# కరీంనగర్ వార్త




కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 21, మార్చి 2023 16 పేజీలు


## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ




2లో...

# పేపర్ లీక్ ప్రకంపనలు

2 లో..

- రోజురోజుకు వేడెక్కుతున్న జగిత్యాల జిల్లా
- టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆరోపణలు ప్రధాన కారణం
- అందరి దృష్టి జగిత్యాల జిల్లా పైనే
- టిఎస్పీఎస్సి పేపర్ లీక్‌లో ఎ2 నిందుతుడు తాటిపెల్లి వాసి
- మంత్రి పిఎ పోతారం వాసిపైన అనేక ఆరోపణలు
- జగిత్యాల జిల్లాలో విచారణ చేపట్టిన విజిలెన్స్ అధికారులు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఉద్యమాల గడ్డ జగిత్యాల జిల్లా మరోమారు రాష్ట్ర స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. టిఎస్పిఎస్సి పేపర్ లీక్ వ్యవహారంలో ప్రధాన పాత్ర, సూత్రదారులుగా జగిత్యాల జిల్లా వాసులు ఉన్నట్లు ఆరోపణలు రావడంతో జగిత్యాల మరోసారి తెరపైకి వచ్చింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పిఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రం లీకేజీల వ్యవహారంలో జగిత్యాల జిల్లాలోని మల్యాల మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన అట్ల రాజశేఖర్‌రెడ్డి ఎ-2 నిందితుడిగా ఉండటంతో జగిత్యాల జిల్లా తెరపైకి ఎక్కింది.




## ప్రజావాణిలో తెలిపిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి

2లో...

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజావాణిలో తెలిపిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ సూచించారు.

## ఎన్ఎండీ సీఎండీగా త్వరలో నడిమేట్ల

2 లో..



**రామగిరి, మార్చి20, ప్రభాతవార్త:** అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి సంస్థ. సీఎండీ, మేనేజింగ్ డైరెక్టర్‌గా నడిమెట్ల శ్రీధర్ ఐఏఎస్ గత 2015జనవరి నుంచి సీఎండీ నడిమేట్ల శ్రీధర్‌ను శనివారం ఎన్ఎండీసీ చైర్మెన్‌గా ఎంపికైన విషయం విధితమే. అయితే త్వరలో నడిమేట్ల శ్రీధర్ ఎన్ఎండీసీ చైర్మెన్‌గా బాధ్యతలను సీక్వరించనున్నారని విశ్వసనీయంగా వినిపిస్తుంది.

## పౌష్టికాహార లోపాన్ని నిర్మూలించాలి

- మార్చి 20 నుంచి ఏప్రిల్ 3 వరకు పోషన్ పక్వాడా
- మిల్లెట్ ఫుడ్‌పై అవగాహన కల్పించేలా ఫుడ్ పెస్టివల్ నిర్వహించాలి
- కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

**కరీంనగర్, ప్రభాతవార్త :** కరీంనగర్ జిల్లాలో మార్చి 20 నుంచి ఏప్రిల్ 3 వరకు పోషన్ పక్వాడా 2023 కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు.





2వ పేజీలో...

# పేపర్ లీక్ ప్రకంపనలు

మొదటి పేజీ తరువాయి...

అంతే కాకుండా రాజకీయ పార్టీ నాయకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడంతో పాటు,టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి ఆరోపిస్తున్నట్లుగా మల్యాల మండలం నుండి వందలాది మంది గ్రూప్ 1 లో ఉన్నత మార్కులు సాధించారని అందుకు కారణం మల్యాల మండలం పోతారం గ్రామానికి చెందిన మంత్రి పిఎ ఉండటమేనని,వందలాది మంది గ్రూప్ 1లో అనేక మార్కులు సాధించారని పేర్కొంటున్నారు.దీంతో ఒక్కసారిగా జగిత్యాల జిల్లాతో పాటు మల్యాల మండలం రాష్ట్రంలోనే మారుమోగుతోంది.మల్యాల మండలానికి చెందిన మంత్రి పిఎ ఉండటంతోనే పలువురికి సహకరించడంతో అనేక మంది గ్రూప్ 1 లో అర్హత సాధించారని దీనిపై పూర్తిస్థాయి విచారణ చేపడితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయనడం జిల్లాలో చర్చనీయాంశమైంది.అంతేకాకుండా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పేపర్ లీక్‌తో మల్యాల మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులకే గ్రూప్ 1 లో అర్హత సాధించారని ఆరోపించడం కూడా జిల్లాలో చర్చనీయాంశమైంది.దీంతో కాంగ్రెస్,బిజెపి నాయకులు ప్రశ్నపత్రాల లీక్ వ్యవహారంపై ఎ-2 నిందితుడిగా రాజశేఖర్ ఉండటం మంత్రి పిఏగా పోతారం వాసి ఉండటంతో మల్యాల మండలానికి వందలాది మందికి గ్రూప్ 1లో అర్హత సాధించారని పూర్తి స్థాయిలో విచారణ చేయడంతోనే జగిత్యాల జిల్లా రోజురోజుకు వేడెక్కుతున్నది.రాష్ట్రవ్యాప్తంగా పేపర్ లీకేజి వ్యవహారం సంచలనం సృష్టిస్తుండగా జగిత్యాల జిల్లాతో పాటు మల్యాల మండలంలోని స్థానిక అధికార,ప్రతిపక్ష నాయకులు,ప్రజాప్రతినిధులు ఏం జరుగుతుందో అర్థం కాక ముక్కున వేలేసుకుంటున్నారు.ఈ పేపర్ లీకేజి వ్యవహారంలో పాత్రదారులెవరో సూత్రదారులు ఎవరో తెలియడం లేదు.సిట్ అధికారులు మాత్రం ఎ-2 నిందుతుడిగా రాజశేఖర్‌ను విచారించడంతో అత్యంత కీలక సమాచారాన్ని సిట్ అధికారులు రాబట్టనున్నారు.ఇందులో టిపిఎస్పీఎస్సీ అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు కూడా ఉన్నారని అధికార పార్టీకి చెందిన పెద్ద తలలు ఉన్నాయని,కాంగ్రెస్,బిజెపి పార్టీ నాయకులు పదే పదే అంటుండటంతో జగిత్యాల జిల్లాలో ఎవరెవరనేది అంతు చిక్కడం లేదు.బిజెపి,కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు పేపర్ లీక్‌పై మంత్రి పిఎ మల్యాల మండలానికి చెందిన వ్యక్తి ఉన్నాడని అందువలనే మండలానికి చెందిన అనేక మంది ఉన్నత మార్కులు సాధించారని ఆ సిట్ విచారణ ప్రభుత్వ జేబు సంస్థ అంటూ సిట్టింగ్ జడ్జితో లేదా సిబిఐతో విచారణ చేపట్టాలని డిమాండ్



చేయడంతో చర్చనీయాంశమవుతుంది.దీంతో జగిత్యాల జిల్లాతో పాటు మల్యాల మండలంలో విజిలెన్స్ అధికారులు విచారణ చేపడుతున్నారు.గత రెండు మూడు రోజుల నుండి విజిలెన్స్ అధికారులు పేపర్ లీకేజితో ఎ-2 నిందుతుడిగా ఉన్న రాజశేఖర్‌రెడ్డి తాటిపల్లి గ్రామంలో అలాగే మంత్రి పిఎ పోతారం గ్రామంతో పాటు గ్రూప్ 1 ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను విజిలెన్స్ అధికారులు అన్ని విధాలుగా విచారణ చేస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు ఉద్యోగాల కోసమై రెండు సంవత్సరాల పైబడి కోచింగ్ సెంటర్లలో కోచింగ్ తీసుకొని ఉద్యోగాలు సాధిస్తామని తల్లిదండ్రుల కలలు నెరవేరుస్తామని ఎంతో ఆశ పెట్టుకున్న నిరుద్యోగులు టిపిఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రం లీక్ కావడంతో రాష్ట్ర ప్రభుత్వం పరీక్షల రద్దు చేయడంతో నిరుద్యోగుల ఆశలు నిరాశలయ్యాయి.ఈ పేపర్ లీక్ వ్యవహారంలో జగిత్యాల జిల్లాలోని మల్యాల మండల వాసులు ఉండడంతో,గతంలో 2016 నుండి ఇప్పటివరకు ఎవరెవరి పాత్ర ఉన్నదో తెలియడం లేదని,సిట్టింగ్ జడ్జి,సిబిఐతో పూర్తి విచారణ చేపడితేనే వాస్తవాలు బయటకు వస్తాయని బిజెపి,కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు పదేపేదే తెలుపడంతో టిపిఎస్పీఎస్సీలో ఈ పేపర్ లీక్ వ్యవహారంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులే బాధ్యులవుతారా..? ఉద్యోగులు బాధ్యులవుతారో తెలియని పరిస్థితి ఉన్నదని జగిత్యాల జిల్లా వాసులు చర్చించుకుంటున్నారు.

# పౌష్టికాహార లోపాన్ని నిర్మూలించాలి

మొదటి పేజీ తరువాయి...



సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా, శిశు సంక్షేమ, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ అధికారులతో మార్చి 20 నుండి ఏప్రిల్ 3 వరకు నిర్వహించనున్న పోషన్ అభియాన్ లోని పోషన్ పక్వాడ 2023 కార్యక్రమంపై జిల్లా స్థాయి కన్వర్జెన్సీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కర్ణన్ మాట్లాడుతూ మిల్లెట్లను ఆహారంగా ప్రతిరోజు తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై గర్భిణీలకు, ప్రజలకు పక్షం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలను కార్యచరణ ప్రకారం ఆవాసం చేసినట్లు తెలియజేశారు. పోషన్ పక్వాడా 2023 వేడుకల కింద పోషకాహార మిల్లెట్ల కోసం ప్రజాధరణ, స్వస్త్ బాలక్ స్పర్ధ, ఆరోగ్యమైన పిల్లల పోటీ వేడుకలు, సక్షం అంగన్‌వాడీలను ప్రాచుర్యంలోకి తీసుకురావడం అనే మూడు కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కార్యకలాపాల వివరాలను జన ఆందోళన్ డ్యాష్‌బోర్డ్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు వివరాలను అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ప్రజలకు ప్రతిరోజూ మిల్లెట్ ఫుడ్‌ను ఆహారంగా తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ నెల 23, 24 తేదీల్లో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ట్రైబల్, సోషల్ వెల్ఫేర్, బిసి, మైనార్టీ పాఠశాలల్లో పోషకాహార లోపాన్ని నిర్మూలించడంలో మిల్లెట్ పాత్రపై వ్యాసరచన, డ్రాయింగ్, న్యూట్రీషన్ ఫెయిర్ పోటీలను, మిల్లెట్ ఫుడ్ ఉపయోగాలు, ప్రయోజనాలపై కల్పించడం తదితర పోటీలను నిర్వహించాలని, పిల్లలు మిల్లెట్ ఫుడ్ తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు. అదే విధంగా మిల్లెట్ ఫుడ్ ఫెస్టివల్‌ను నిర్వహించాలని పేర్కొన్నారు. జిల్లాలోని అందరూ మహిళలకు, కిశోర బాలికలకు రక్త పరీక్షలను నిర్వహించాలని, ఇందులో ముఖ్యంగా గతంలో తీవ్ర అనీమియా ఉన్న వారికి మరోసారి పరీక్షలను నిర్వహించి, సమస్య తీవ్రతను బట్టి వారిని మెరుగైన వైద్యం కోసం జిల్లా ప్రధాన ఆసుపత్రికి పంపించాలని సూచించారు. అదే విధంగా జిల్లాలోని అన్ని కళాశాలల విద్యార్థినీలకు కూడా అనీమియా పరీక్షలు నిర్వహించాలని అధికారులను కలెక్టర్ కర్ణన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్, జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ జువేరియా, పిడి డిఆర్‌డిఏ శ్రీలతారెడ్డి, డిపిఓ వీరబుచ్చయ్య, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి నేతానియాల్, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రాజమనోహర్, మైనారిటీ శాఖ అధికారి మధుసూదన్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి గంగారాం, సిడిపిఓలు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ నాగరాజు, ప్రమీల, నాగరాజు, మౌనిక తదితరులు హాజరయ్యారు.



# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

మొదటి పేజీ తరువాయి...



**వేములవాడ, ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. వేకువ జామునే నిద్రమేల్కొని స్వామివారికి తలనీలాలు సమర్పించిన భక్తులు పవిత్ర ధర్మగుండంలో పుణ్య స్నానాలు ఆచరించారు. అనంతరం స్వామివారి దర్శనం కొరకు క్యూలైన్లలో బారులు తీరారు. స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన కోడెమొక్కుతో పాటు ఇతర ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణంలో సందడి నెలకొంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు.

## ప్రజావాణిలో తెలిపిన సమస్యలను
# వెంటనే పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి...

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**



సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి ప్రజా సమస్యలను తెలుసుకొని వారి నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రజలు సమర్పించి అర్జీలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులున్నారు.

## ఎన్ఎండీ సీఎండీగా
# త్వరలో నడిమేట్ల

మొదటి పేజీ తరువాయి...



అందులో భాగంగా సోమవారం సీఎండీ రాష్ట్ర సీఎస్‌తో పాటు రాష్ట్ర ఎనర్జీ డిపార్ట్మెంట్ స్పెషల్ సెక్రటరీ సునీల్ శర్మ ఐఏఎస్‌ను కలిశారని విశ్వనీయంగా తెలుస్తుంది.? అయితే ఫిబ్రవరి వరకు ఎన్ఎండీసీ చైర్మెన్‌గా కొనసాగిన చైర్మెన్ 28తో పదవీ విరమణ పొందారు. ఈక్రమంలో జాతీయ సంస్థ ఎన్ఎండీసీ చైర్మెన్‌గా పోస్టు ఖాళీగా ఉండకుండా అదనపు బాధ్యతలను అదే సంస్థలోని ఫైనాన్స్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న అమితవ ముఖర్జీ ఎన్ఎండీసీ చైర్మెన్‌గా గత 14నుంచి కొనసాగుతున్నారు. ఈక్రమంలో జాతీయ సంస్థ అయిన ఎన్ఎండీసీ చైర్మెన్‌గా పూర్తి స్థాయిలో సీఎండీ బాధ్యతలను స్వీకరించాలని కేంద్రంలోని పెద్దల సూచనలు తదితర విషయాలను చర్చించినట్టు సమాచారం.? అయితే ఆర్థిక సంవత్సరంలో సింగరేణి బొగ్గు ఉత్పత్తి లక్ష్యం చేరుకోవడం కష్టతరంగా ఉన్నది. మరి ఈక్రమంలో ఆర్థిక సంవత్సరం ముగిసే వరకు ప్రసుత్తం సింగరేణి సీఎండీగానే ఉంటారో? లేకా ఇంచార్జీకి బాధ్యతలు అప్పజెప్పి త్వరలో రిలీవ్ అయ్యి వెళ్తారో? వేచి చూడాలి.

# క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలు సాధ్యం

- గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



విద్యార్థులు క్రమశిక్షణ, అంకిత భావంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్ అన్నారు. సోమవారం యైటింక్లయిన్‌కాలనీలోని సిఇఆర్ క్లబ్‌లో స్పందన మోడల్ పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ వేడుకల్లో ఎసిపి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువులతోపాటు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థులు కలలు కని వాటిని సహకారం చేసుకునేందుకు పక్కా ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని అన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదువుకొని దేశానికి సేవ చేసే పౌరులుగా ఎదగాలని అన్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు తమ భవిష్యత్ నిర్మించుకోవాలని అన్నారు. ఎంత కష్టమైనా ఇష్ట పడి చదివి తమ లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. విద్యార్థులు సృజనాత్మకత శక్తితో ఆలోచించి నూతన ప్రయోగాలు చేస్తూ కొత్త ఆవిష్కరణలపై ఆసక్తి చూపే విధంగా ప్రత్యేక విద్యనందిస్తున్న స్పందన మోడల్ పాఠశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులు, యువకులు, చెడు వ్యసనాలు, టివిలు, సెల్‌ఫోన్లు వంటి వాటికి అలవాటు పడ్డారని అన్నారు. అలాంటి వాటిని దూరం చేస్తేనే బంగారుభవిష్యత్ ఉంటుందని అన్నారు. అంతే గాక చదువుతోపాటు ఆరోగ్యం ఎంతో ముఖ్యమని అన్నారు. ఉపాధ్యా యులు, పిల్లల బంగారు భవిష్యత్‌కు మార్గ దర్శకులని అన్నారు. గ్రాడ్యుయేషన్ వేడుకల్లో చిన్నారులు చేసిన నృత్యాలు అలరించాయి. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్లు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జక్కుల దామోదర్, ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు అబ్బో కేశవ రెడ్డి, ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు టంగుటూరి రాజయ్య, ప్రధానోపాధ్యాయులు రాగినేని రవీందర్ రావు, ఉపాధ్యాయులు సురజా, రిజ్వానా, అమల, మాధవి, వనిత, సునీత, అనూష, సుధారాణి, ఫర్జానా, శ్రీలత, రామక్రిష్ణ, ధనుంజయ్ తదితరులున్నారు.

## నిరుద్యోగుల జీవితాలతో కెసిఆర్ చెలగాటం

- బిజెపి నాయకుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి

- నిరసన చేపట్టిన బిజెపి నాయకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యోగాలు భర్తీ చేయకుండా, చేసిన కొన్నింటిలో అక్రమాలు చేసి యువత భవిత్‌ను కెసిఆర్ సర్కారు అంధకారంలో ముంచుతుందని బిజెపి నాయకులు గొట్టి ముక్కుల సురేష్ రెడ్డి విమర్శించారు. తెలంగాణలో జరుగుతున్న అక్రమ అరెస్టులు, దాడులు, నిర్బంధాలపై బిజెపి సోమవారం నిరసన దీక్షకు పిలుపునిచ్చింది. ఈ మేరకు బిజెపి నాయకులు గొట్టి ముక్కుల సురేష్ రెడ్డి ఆయన నివాసంలోనే దీక్షను సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సి నిర్వహించిన గ్రూప్ పరీక్ష పత్రాలు లీక్ కావడం ప్రభుత్వ నిర్లక్ష్య పాలనకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగుల జీవితాలతో కల్వకుంట్ల కుటుంబం చెలగాటమాడుతుందని ధ్వజమెత్తారు. లీకేజీలకు కారణమైన వారు ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని అన్నారు.దీనిపై సిట్టింగ్ జడ్జిచే విచారణ చేయించాలని డిమాండ్ చేవారు. లేకపోతే మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి నాయకత్వంలో పెద్దపల్లి నియోజక వర్గంలో భారీ ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు పునుకొండ శ్రీధర్ పటేల్, మాజీ సర్పంచ్ ప్రమోద్ రావు, మోలుగూరి రాజవీరు, మోర మనోహర్, వునుకొండ భూమయ్య, వునుకొండ తిరుపతి, అడ్డగుంట శ్రీనివాస్ గౌడ్, నాయిని శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

## పసుపు పంటలను పరిశీలించిన హార్టికల్చర్ అధికారి

ముత్తారం, ప్రభాతవార్త.



గత రెండు రోజులుగా కురిసిన అకాల వర్షానికి మండలంలోని హరిపురం గ్రామంలో పసుపు పంట లను హార్టికల్చర్ హెచ్‌ఓ శ్రీకాంత్ సోమవారం పరిశీలించారు. రైతులు పసుపు తిసిన తరువాత కలాల్లో ఆరబెట్టగా తడిచి ముద్దయ్యింది. దీంతో సర్పంచ్ వేల్పూరి సంపత్ రావు ఆధ్వర్యంలో హార్టికల్చర్ హెచ్‌ఓ శ్రీకాంత్, పసుపు కొమ్ములను పరిశీలించారు. ఆయన వెంట ఉప సర్పంచ్ కూస మౌనిక సతీష్, రైతులు పాల్గొన్నారు.

## స్టాండ్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని రాజేష్ థియేటర్ సమీపంలోని జ్యోతిబాపూలే విగ్రహం వద్ద జయంతి, వర్ధంతి సందర్భంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు స్టాండ్ ఏర్పాటు చేయాలని కోరుతూ రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్, మైన రాజేషులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఆదేవిధంగా మహానీయుల జయంతి వేడుకలను ఈ ప్రాంతంలో ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యేను వారు కోరారు. దీనికి ఎమ్మెల్యే చందర్ సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. వినతి అందించిన వారిలో నాయకులు కొంకటి లక్ష్మణ్, గద్దల శశిభూషణ్, పోగుల రంగయ్య, శనిగరపు హరీష్, పంజా అశోక్ తదితరులున్నారు.

## నిరుద్యోగుల జీవితాలతో కెసిఆర్ చెలగాటం

- బిజెపి నాయకుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి

- నిరసన చేపట్టిన బిజెపి నాయకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యోగాలు భర్తీ చేయకుండా, చేసిన కొన్నింటిలో అక్రమాలు చేసి యువత భవిత్‌ను కెసిఆర్ సర్కారు అంధ కారంలో ముంచు తుందని బిజెపి నాయ కులు గొట్టి ముక్కుల సురేష్ రెడ్డి విమర్శించారు. తెలంగాణలో జరుగుతున్న అక్రమ అరెస్టులు, దాడులు, నిర్బంధాలపై బిజెపి సోమవారం నిరసన దీక్షకు పిలుపునిచ్చింది. ఈ మేరకు బిజెపి నాయకులు గొట్టి ముక్కుల సురేష్ రెడ్డి ఆయన నివాసంలోనే దీక్షను సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సి నిర్వహించిన గ్రూప్ పరీక్ష పత్రాలు లీక్ కావడం ప్రభుత్వ నిర్లక్ష్య పాలనకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగుల జీవితాలతో కల్వకుంట్ల కుటుంబం చెలగాటమాడుతుందని ధ్వజమెత్తారు. లీకేజీలకు కారణమైన వారు ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని అన్నారు.దీనిపై సిట్టింగ్ జడ్జిచే విచారణ చేయించాలని డిమాండ్ చేవారు. లేకపోతే మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి నాయకత్వంలో పెద్దపల్లి నియోజక వర్గంలో భారీ ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు పునుకొండ శ్రీధర్ పటేల్, మాజీ సర్పంచ్ ప్రమోద్ రావు, మోలుగూరి రాజవీరు, మోర మనోహర్, వునుకొండ భూమయ్య, వునుకొండ తిరుపతి, అడ్డగుంట శ్రీనివాస్ గౌడ్, నాయిని శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## కారుణ్య ఉద్యోగ నియామకపు ఉత్తర్వుల అందజేత

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి మెడికల్ ఇన్‌వాలిడేషన్, ఎన్‌సిడబ్ల్యూఏ కింద 9 మంది డిపెండెంట్లకు ఆర్జీ 2 జిఎం కార్యాలయం ఆవరణలో జిఎం ఎ.మనోహర్ యజమాన్యం ద్వారా జారీ అయిన కారుణ్య నియామకపు ఉత్తర్వులను సోమవారం అందజేశారు. నూతన ఉద్యోగులు క్రమశిక్షణతో, సీనియర్ ఉద్యోగుల సూచనలు, అధికారులు ఆదేశాలతో రక్షణతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి రాజేంద్ర ప్రసాద్, డిజిఎం ఐఇ మురళీ క్రిష్ణ, సీనియర్ పర్సనల్ అధికారి వంశీధర్ తదితరులున్నారు.

## సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్‌పై సమీక్ష

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని వర్క్‌షాప్‌లో జిఎం సేఫ్టీ ఆర్జీ రీజియన్ ఎస్.సాంబయ్య సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్‌పై సోమవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. డిజిఎం సివిల్ టార్స్ ఎకెకె శర్మ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డిపార్ట్‌మెంట్‌లోని సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్‌ను వివరించారు. ఈ సందర్భంగా ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిఎం సేఫ్టీ ఆర్జీ రీజియన్ ఎస్.సాంబయ్య వివరించారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, ఏరియా రక్షణాధికారి బి.రవీందర్, ఎజిఎం నర్సింహా రావు, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, సేఫ్టీ ఆఫీసర్ రాంకుమార్, అధికారులు రాంరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, పిట్ సెక్రటరీ సురేందర్ రెడ్డి, కమిటీ సభ్యులు బుద్ధార్తి బాబు, బేగ్, వర్క్‌షాప్‌లో పని చేస్తున్న ఉద్యోగులు పాల్గొన్నారు.

## గాయత్రి డిగ్రీ, పీజి కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం ముగింపు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



గాయత్రి డిగ్రీ, పిజి కళాశాల ఆధ్వర్యంలో ఎ న్‌ఎస్‌ఎస్ ప్రత్యే శిబిరం ముగింపు కార్యక్రమం సోమవారం జరిగింది. బిఈఈ మైనింగ్ ఓయు కానపర్తి శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా వాటన్నింటిని ఒక ప్లాస్టిక్ డబ్బాలో వేసి చెత్తకుండీలో వేయాలని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా రాఘవాపూర్ గ్రామ కార్యదర్శి శ్రీధర్, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి పోటీ పరీక్షలకు ఏ విధంగా ఎదుర్కోవాలి అని సూచనలు ఇచ్చారు. అనంతరం గాయత్రి డిగ్రీ, పిజి కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడారు. ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా సామాజిక సేవ అలవరుస్తుందని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్, ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.ఎ.సమద్, అధ్యాపకుడు రాజు, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# పేపర్ లీకేజీపై మంత్రి కేటీఆర్‌లు రాజీనామా చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీపై మంత్రి కేటీఆర్‌లు నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని బీజేపీ అసెంబ్లీ ఇంచార్జ్ చెట్‌పల్లి సుఖేందర్, నాయకులు సురభి నవీన్, జేఎన్. వెంకట్‌లు అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ ఆదేశాల మేరకు స్థానిక పాతమున్సిపల్ కార్యాలయం ముందు ఒక రోజు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ పరీక్ష పేపర్ లీకేజీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ చేతకాని నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ పరీక్షలు రాసిన విద్యార్థులకు రూ. లక్ష చొప్పున పరిహారం అందించాలన్నారు. ఈ పేపర్ లీకేజీ వ్యవహారంలో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిని అరెస్ట్ చేసి సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్



చేస్తూ, విద్యార్థులకు న్యాయం అందించేందుకు వరకు నిరుద్యోగులకు న్యాయం చేకూరేవరకు బీజేపీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కోకన్వీనర్ సుదవేని మహేష్‌గౌడ్, అంబర్ల సుదర్శన్, ప్రధాన కార్యదర్శులు పోతుగంటి శ్రీనివాస్, మొలుమూరి రాజ మురళి, కౌన్సిలర్లు, మాడవేని నరేష్, పెండెం గణేష్, సునీతా రాజశేఖర్, సర్పంచ్ తుక్కారాం, మండలాధ్యక్షులు బొడ్ల రమేష్, పంచరి విజయ్, ముద ం సత్య నారాయణ, బీజేవైయం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనికెల నవీన్, సీనియర్ నాయకులు మాసం ప్రసాద్, పీసరి నర్సయ్య, తిరుమలవాసు, పోతుగంటి వేణు, శ్రీనివాస్‌రావు, వెంకటేష్, నవీన్, రమేష్, సాయి చంద్, రాజేందర్, పద్మారాణి, లావణ్య, బీజేపీ, బీజేవైయం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోరుట్ల వార్త

## వీఎంప కో-ఆపరేటివ్ సొసైటీ వాటాదారుల సమావేశం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని సి.ప్రభాకర్ భవన్‌లో విశ్వాస్ మూచుపల్లి ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ వాటాదారుల సమావేశం గ్రంథాలయ అధ్యక్షుడు చెన్న విశ్వనాథం అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా అసిస్టెంట్ రిజిస్ట్రార్ మల్లారెడ్డి, జూనియర్ ఇన్స్‌పెక్టర్ కుందారపు వేణుమాదవ్ ఆధ్వర్యంలో సుమారు వంద మంది వాటాదారులు హాజరై, పరస్పర సహాకార సంఘాలు మంచి పొదుపులతో నిర్వహించుకోవాలని, ఆర్‌బీఐ నియమ, నిబంధనలతో జరుపుకోవాలని పలువురు సూచించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సీనియర్ ఇన్స్‌పెక్టర్ బింగి లక్ష్మీకాంతయ్య, రాచకొండ దేవయ్య, ఓటారికారి రమాదేవి, రాస భూమయ్య, కొక్కుల శ్రీనివాస్, ఓటారికారి శ్రీనివాస్, ఎక్కల్‌దేవి గంగాధర్ మేడి కిషన్, భాస్కర్‌లు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘ రాజకీయ కమిటీ కన్వీనర్ మానుక ప్రవీణ్‌కుమార్

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల నియోజకవర్గ ఆర్యవైశ్య సంఘ రాజకీయ కమిటీ కన్వీనర్‌గా మానుక ప్రవీణ్‌కుమార్ నియమిస్తూ జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కొత్త సురేష్ తెలిపారు. నూతనంగా ఎన్నికైన మానుక ప్రవీణ్ మాట్లాడుతూ గతంలో స్టేట్ ఆర్యవైశ్య సంఘ కౌన్సిల్ మెంబర్‌గా ఉంటూ రాజకీయపరంగా ఆర్యవైశ్యుల కొరకు కృషి చేస్తానన్నారు. ఆర్యవైశ్య సంఘ అభివృద్ధి, రాజకీయ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. నూతనంగా ఎన్నికైన ప్రవీణ్‌కు ఆర్యవైశ్య సంఘ నాయకులు కొత్త సుధీర్, అల్లాడి ప్రవీణ్, చిదురాల వినోద్, నీలి మధు, నేతి శ్రీనివాస్, పుత్తూరి మారుతి, నీలి శ్రీనివాస్, మానుక రాజేంద్రప్రసాద్, ముక్క రాజు, నూనె నవీన్, శివ, శ్రీనివాస్, నీలి కాశీనాథ్‌లు అభినందనలు తెలిపారు.

## నూతన కమిటీ నియామకం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని ఐబిరోడ్‌లోని శ్రీహన్మాన్ దేవాలయ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీహన్మాన్ మున్నూరు కాపు సంఘం హన్మాన్ ఆలయ కమిటీ అధ్యక్షునిగా నీలి శేఖర్, ఉపాధ్యక్షునిగా శ్రీరాముల అమరేందర్, చెట్లపల్లి సాగర్, ప్రధాన కార్యదర్శి పుప్పాల నాగరాజు, కోశాధికారిగా దారిశెట్టి అజిత్, సహా కోశాధికారి భాస్కర్, కమిటీ సభ్యులుగా బండారి శంకర్, భూమయ్య, చిన్నవెంకటి, గంగన్న, నారాయణ, ఆంజనేయులు, నరేష్, నర్సయ్య, శ్రీనివాస్, రాజు, శేఖర్‌లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు శేఖర్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తామని, రానున్నరోజుల్లో సేవా కార్యక్రమాలు, భజన మండలిని ఏర్పాటు చేస్తామన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

కథలాపూర్, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని గడ్డం జగన్ కుమార్తె మధులిత అనే యువతి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. కాగా ఆమె కుటుంబ సభ్యులను బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, జడ్పీటీసీ నాగం భూమయ్యలు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట ఎంపీటీసీ సాగర్, సర్పంచ్ సమతనవీన్, మాజీ ఎంపీటీసీ రవి, ఎండి.రఫీ, గడ్డం జీవన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం అరుణ్, రొక్కం హరీష్, కిరణ్, శ్రీధర్ తదితరులున్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి


కథలాపూర్, ప్రభాతవార్త



ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయానికి నేలా పాలైందని, వరణుడు సృష్టించిన భీభత్సానికి వందలాది మంది రైతుల వేలాది ఎకరాల్లో పంట నేలపాలైందని రైతులకు కన్నీళ్లు మిగిలాయని, నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటకు ఫసల్ బీమా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రధానమంత్రి ఫసల్ బీమాను బీఆర్‌ఎస్ ప్రబుత్వం అమలు చేయడం లేదన్నారు. అకాల వర్షాలకు నష్టపోయిన పంటలను స్థానిక ఎమె ్మల్యే పరిశీలించకపోవడం, రైతులకు భరోసా కల్పించడంలో విఫలమైనరన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 20వేల నష్టపరిహాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా మండలాధ్యక్షుడు నరేంఢ్ల రవి, బాపురెడ్డి, జలేందర్, మణికంఠ, రామ్‌సింగ్, గంగారెడ్డి, సాయి, రైతులు పాల్గొన్నారు.

## సీయం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

కథలాపూర్, ప్రభాతవార్త



సెర్ప్ ఉద్యోగులకు, పేస్కేల్ వర్తింపు, ఉద్యోగ భద్రత కల్పించినందుకు గానూ సీయం కేసీఆర్ చిత్రపటానికి మండల సెర్ప్ సిబ్బంది పాలాభిషేకం చేశారు. ఈ పే స్కేల్ వర్తింపుతో ఉద్యోగులు ఆనందంగా ఉన్నారని, ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటూ వేతనాల పెంపుదలపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయం నరహరి, సీసీలు అశోక్, అంజయ్య, విజయనిర్మల, రమేష్, శాంత, రాజేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి

కొడిమ్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం శ్రీరాములపల్లి, నమిలికొండ గ్రామంలో వర్షాలకు దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయ అధికారి సోమవారం పరిశీలించారు. అగ్గితెగులు ఆశించిన పంట పొలాలను పరిశీలించి యాజమాన్య పద్దతుల గురించి వివరించడం జరిగింది. ప్రస్తుతం ఉన్న మబ్బు,వాతావరణం పరిస్థితుల్లో అగ్గితెగులు ఉదృతి అధికంగా ఉంటుంది. అగ్గితెగులు మించగానే తాత్కాలికంగా యూరియా వేయడం ఆపివేయాలని,గట్ల వెంబడి కలుపులేకుండా చూసుకోవాలని, మొదటి దశలో నివారణగా ట్రీక్లోజెల్ 120 గ్రామ్స్ ఎకరానికి సఫోర్టాలిన్,300 ఎమ్‌ఎల్ ఎకరానికి పిచికారి చేసుకోవాల్సిందిగా రైతులకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పి.జ్యోతి,ఇంచార్జీ సర్పంచ్ చల్ల శ్రీనివాస్‌రెడ్డి,మల్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ కొరండ్ల నరేంధర్‌రెడ్డి,ఏఈవో శ్రీలత, రైతులు గోపాల్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న ఎల్ఎం కొప్పుల

### చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ కొప్పుల స్నేహలతఈశ్వర్

గొల్లపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లక్ష్మిపూర్ గ్రామంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి,ఎల్ఎం కొప్పుల చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ కొప్పుల స్నేహలత ముదిరాజ్‌ల కుల దేవత పెద్దమ్మ తల్లి పట్నాలు,బోనాల పండుగకు హాజరు కాగా పెద్ద ఎత్తున డప్పు చప్పులతో బైండ్ల వాళ్ల ఆటలతో స్వాగతం తెలిపారు.తర్వాత పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకుని రానున్న రోజుల్లో వర్షాలు పడి పాటిపంటలు బాగుండాలని, అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రజలు శుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని పెద్దమ్మ తల్లిని కోరుకున్నానని చైర్ పర్సన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మిపూర్ ముదిరాజ్ కులస్తులు ,తదితరులు పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త

# శ్రీ చైతన్యలో ఆవిర్భావ్ - 2కె23




తిమ్మాపూర్, ప్రభాత వార్త:

మండలంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మార్చిలో మూడు రోజులు జరిగే శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల నేషనల్ లెవల్ టెక్నికల్ సింపోసియం - ఆవిర్భావ్ - 2కె23 ఫెస్ట్ విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి, రెమెడి ఆర్గనైజేషనన్ ప్రాజెక్ట్ మేనేజర్ సతీష్ కుమార్ తో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.... ఈ మూడు రోజుల్లో జరిగే టెక్ని కల్, నాన్ టెక్నికల్ కి సంబంధించిన అంశాలను క్లుప్తంగా తెలుసుకుని మరింత విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులను కోరారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన సతీష్ కుమార్ మాట్లాడుతూ.... కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ లో వస్తున్న నూతన ఆవిష్కరణలు, అడ్వాన్స్ టెక్నాలజీ గురించి సుదీర్ఘమైన ఉపన్యాసం ద్వారా విద్యార్థుల మేధస్సును మరింత పదును పెట్టారు. కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ కి సంబంధించిన డేటా బేస్ డిజైన్, ఇంటర్నేట్ ఆఫ్ థింగ్స్, బిగ్ డేటా, బ్లాక్ చైన్ మొదలగు వాటి ప్రాథమిక అంశాల గురించి వివిధ రంగాలలో ఇవి ఏ విధంగా ఉపయోగపడుతున్నాయో క్లుప్తంగా వివరించారు. గౌరవ అధితులుగా టెక్ మహింద్ర కంపెనీ సీనియర్ మేనేజర్ రమేష్ మాట్లాడుతూ.... ఈ నాలుగు సంవత్సరాల కోర్సు ను క్రమబద్ధంగా కళాశాలకు వచ్చినట్లయితే సంపూర్ణమైన విజ్ఞానం కలిగి ఉండి కంపెనీ ఉద్యోగాలకు ఎన్నికవుతారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లో ప్రతి సంవత్సరం టెక్నాలజీలో నూతన ఆవిష్కరణలు, అడ్వాన్స్ టెక్నాలజీ గురించి ఎప్పటికప్పుడు వస్తున్న అప్డేట్ విజ్ఞానాన్ని తెలుసుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అంతేకాకుండా కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లో సిలబస్ ప్రతి సంవత్సరం మారుతుండడం వల్ల విద్యార్థులు దానికగుణంగా విజ్ఞాన సముపార్జన పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. ప్రసాదరాజు, గౌరవ అతిధిగా విచ్చేసిన టెక్ మహింద్ర సీనియర్ మేనేజర్ రమేష్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఖాజా, జియావుద్దిన్ పాల్గొన్నారు.

# మృతిరాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ యువ నాయకుడు వొడితల ప్రణవ్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు బచ్చు భాస్కర్ తల్లి ఇటీవల మృతి చెందగా సోమవారం టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు వొడితల ప్రణవ్ మృతురాలి ఇంటికి వెళ్ళి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అలుమల్ల భాస్కర్ రెడ్డి, తుమ్మనపల్లి పిఏసిఎస్ చైర్మన్ కౌరు సుగుణకర్ రెడ్డి, విడపు అనురాగ్, మండ సాయి కృష్ణ, రాజ్ కుమార్, కారింగుల రాజేందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ లబ్ధి కొరకు, మైనార్టీలను తప్పుదోవ పట్టించడానికే ఒక్కరోజు నిరహార దీక్ష

## -బిఆర్ఎస్ మైనార్టీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ జావిద్


మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని ఉర్దూ మీడియం పాఠశాల నూతన భవనం బిల్డింగ్ డిజైన్ పనులలో అలస్యం కారణంగా నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని కొందరు మైనార్టీ నాయకులు రాజకీయ లబ్ధి కొరకు, మైనార్టీలను తప్పుదోవ పట్టించడానికే ఒక్కరోజు నిరహార దీక్ష బిఆర్ఎస్ మైనార్టీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ జావిద్ తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉర్దూ మీడియం నూతన భవన కాంట్రాక్టర్ మహేంధర్‌తో నిర్మాణ పనుల గురించి మాట్లాడామని డిజైన్ పనుల అలస్యం కారణంగా పనులు ప్రారంభం కాలేదని ఇట్టి విషయాన్ని కొందరు రాజకీయ లబ్ధి కొరకు ఉపయోగిస్తూ ఒక రోజు నిరహార దీక్ష నాటకమాడుతున్నారాని తెలిపారు. షాదీఖానా, ఖబ్రస్తాన్ పనుల సమయంలో కూడా ఇలా దీక్ష అంటూ గతంలో మైనార్టీ నాయకుడు నాటకలాడడాని గుర్తుకు చేస్తూ మైనార్టీలను తప్పు దోవ పట్టించడం మానుకుని మైనార్టీ అభివృద్ధికై పాటుపడాలని హితవు పలికారు. ఉర్దూ మీడియం బిల్డింగ్ స్కూల్స్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సిడిఎంఎను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



హైదరాబాద్‌లో సిడిఎంఎ డా.ఎం. సత్యనారాయణను కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం సోమవారం మార్యద పూర్వకంగా కలిసి మెట్‌పలి ్ల అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధికై నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గడ్డం సాయిరెడి ్డ, అరవింద్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ మీడియం విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటమా....?

## -మార్కజ్ ఇంతేజామి కమిటి మిల్లతే-ఎ-ఇస్లామియా అధ్యక్షుడు ఖుతుబొద్దిన్ పాషా

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని ఉర్దూ మీడియం పాఠశాల నూతన భవన నిర్మాణ పనులను ప్రారంభించకుండా, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారాని వెంటనే పనులను ప్రారంభించాలని మార్కజ్ ఇంతేజామి కమిటి మిల్లతే-ఎ-ఇస్లామియా అధ్యక్షుడు ఖుతుబొద్దిన్ పాషా తెలిపారు. పట్టణంలోని ఉర్దూ మీడియం పాఠశాల నూతన భవన నిర్మాణ స్థలం వద్ద ఒకరోజు నిరహార దీక్ష సోమవారం చేపట్టారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఉర్దూ మీడియం పాఠశాల నూతన భవన నిర్మాణానికి 2022 డిసెంబర్ 28న ఎమ్మెల్యే భూమి పూజ చేశారాని గుర్తుకు చేశారు. అయితే ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాలేదని, ఉర్దూ మీడియం విద్యార్థులకు స్వంత భవనం లేకపోవడంతో వేరే పాఠశాలలో ఒక పూట కొంత మంది విద్యార్తులకు మరో పూట మరి కొంత మంది విద్యార్థులకు పాఠాలు బోధించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. పాత భవనం శిథిలావస్థకు చేరుకుని పెచ్చులు ఊడుతూ గాయాలపాలైన విద్యార్థులు నూతన భవన నిర్మాణం కోసం ఆశతో ఎదురు చూస్తుంటే వారి ఆశలు ఆడియాశాలవుతున్నా యన్నారు. విద్యార్థులు సగం చదువులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికి భవన నిర్మాణం విషయంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో తెలిపాలని ప్రశ్నించారు. పాఠశాల నిర్మాణం గురించి ప్రశ్నించినప్పుడు మాత్రమే ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పనులు ప్రారంభి స్తున్నామని చెబుతూ అందరిని ఫూల్స్ చేస్తున్నారాని ఆరోపించారు. ఇప్పటికైనా భవన నిర్మాణానికి మోక్షం లభిస్తుందా లేదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే, అధికారులు ముస్లిం మైనార్టీల పట్ల ఉన్న వివక్షను వీడి సకాలంలో భవన నిర్మాణాన్ని ప్రారంభించి పూర్తి చేయాలని కోరారు. లేని పక్షంలో విద్యార్థుల భవిష్యత్ కోసం అమరణ నిరహార దీక్ష కూడా చేయడానికి వెనుకాడబోమని తెలిపారు. ఈ కార్య క్రమంలో మార్కజి కమిటి సభ్యులు షకీల్, సాదక్, షారుక్ ఆలీ, తమీజ్, యూసుఫ్, సమియొద్దిన్, జావిద్, ఆజార్, అఫ్రోజ్, అఫిజ్, నయిం, తోఫిక్, ఎంఐఎం పార్టీ నాయకులు మహ్మద్ ఆఖిల్, అక్రమ్, రహమాన్, కాంగ్రెస్ నాయకులు ఖాజా ఆజీమ్, పొట్ట గోపి, పుల్ల రాజగౌడ్, ఆసిఫ్, పాఠశాల విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితపై ఉద్దేశ్యపూర్వకంగానే క్యూ ఛానల్ నిరాధారణమైన ఆరోపణలు చేస్తుంది

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై ఉద్దేశ్య పూర్వకం గానే నిరాధార, అసభ్యకరమైన వాఖ్యలను క్యూ ఛానల్ ప్రసారం చేస్తుందని ఇట్టి ఛానల్‌పై, అధినేత తీన్మార్ మల్లన్నపై క్రిమి నల్ కేసు నమోదు చేయా లని కోరుతూ జాగృతి జిల్లా నాయకులు మెట్‌పల్లి డిఎస్పి రవీంధర్‌రెడ్డికి సోమవారం ఫిర్యాదు పత్రం అందజేశారు. ఈమేరకు వారు మాట్లాడుతూ నిజామాబాద్ ఎమ్మెల్సీ కవితపై తీన్మార్ మల్లన్న క్యూ ఛానల్‌లో ప్రసారం చేస్తున్న నిరాధార కథనాలు సరైనవి కావని కవిత ఒక మహిళ అని చూడకుండా తెలంగాణ బతుకమ్మగా పేరున్న ఆమెపై అసభ్యకరంగా, అవమానరీతిలో వాఖ్యలు, వంగ్యాస్రా మాటలు మాట్లాడటం సరైనది కాదని తెలిపారు. అలాగే ఒక రాజ్యాంగ బద్ధమైన ఒక పదవిలో ఉన్న మహిళ, అత్యంత ప్రజాదారణ గల ఎమ్మెల్సీ పదవిలో ఉన్న కవితపై లిక్కర్ రాణి అని తీన్మార్ మల్లన్న ఇష్టారీతిలో అసభ్యంగా, పరుష పదజాలంతో దూషించడం ఫ్లాష్ న్యూస్‌లో చిత్రికరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న క్యూ ఛానల్‌పై, దాని వెనుక ఉన్న వారిపై కూడా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇచ్చిన ఫిర్యాదు పత్రంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా నాయకులు శ్రీనివాస్‌రావు, విద్యార్థి విభాగం జిల్లా కన్వీనర్ కొండ యుగేంధర్, కోరుట్ల నియోజకవర్గం కాన్స్ ఇంచార్జి ఎండి జావిద్, కన్వీనర్ బిట్లుగు కార్తీక్, జాకీర్, జహిరూ, వివేక్, రాంపల్లి భాను, తదితరులు పాల్గొన్నారు.

# వరి పంటలలో అగ్గి తెగులుపై అవగాహన

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలం లోని రాఘవ పేట గ్రామంలో వరి పంటలో అగ్గి తెగులుపై సోమవారం వ్యవసాయాధి కారిణి లావణ్య అవగాహన కల్పించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ వరిపోలాలు ఈనిక దశలో ఉన్నాయని వరి ఆకులపై ఆగ్గి తెగులుకు సంబందించిన నూలుకండే ఆకారంలో ఉండే మచ్చలు ఏర్పడి అనుకూలమైన వాతావరణం ఉన్నప్పుడు ఈ మచ్చలన్ని కలిసిపోయి ఆకులన్ని ఎండిపోయినట్లుగా కనిపిస్తాయి. ఆగ్గి తెగులునివారణకు 300మి.లీ ఐసోప్రోతియెల్లైన్ లేదా 500మి.లీ. కాసుగామైసీన్ లేదా 300గ్రా ట్రైసైక్లోజోల్, మంకో జెబ్ ఏదైనా ఒక తెగులు మందును 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరా వరి పొలంకు పిచికారి చేయలన్నారు. తెగులు తగ్గకపోతే వారం రోజులలో రెండోసారి పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ ఆధికారి సంధ్య, రైతులు భూమన్న, చిన్నరాజం, లక్ష్మణ్, మధు, నడ్పి రాజం, పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమలను సర్వే చేసి హద్దులు చూపించాలని తహసీల్దార్‌కు వినతి

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

మండలంలోని గోధూర్ గ్రామంలోని స్మశానాలు, ప్రభుత్వ భూములకు సంబంధించిన సర్వే నెం.71,202,286లను సర్వే చేసి హద్దులు తెలపాలని కోరుతూ ఇబ్రహీంపట్నం తహసీల్దార్‌కు గ్రామాభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటి సభ్యులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# ఎమ్మెల్యే ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద సోమవారం మాజీ మంత్రి, హుజురాబాద్ ఎమ్మెల్యే, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్ 59వ జన్మదిన వేడుకలు బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు జీడి మల్లేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ మాట్లాడుతూ.... తెలంగాణ ప్రజల దేశ ప్రజల ఆశీస్సులతో మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఉన్నత పదవులు పొందాలని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్ళు సుఖ



సంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. తెలంగాణ ఉద్యమ సాధనలో మీ యొక్క ఉద్యమ స్ఫూర్తి, వీరత్వం మరువలేని, మీ యొక్క సేవలు తెలంగాణ సమాజానికి ఎంతో అవసరమని, నవ తెలంగాణ నిర్మాణానికి మీరు పూనుకున్న ఉద్యమం తెలంతగాణ భావి తరాలకు మేలుకొలుపు అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆకుల రాజేందర్, పల్లపు రవి, మోతె స్వామి, ఇటికల స్వరూప, అప్పం మధు యాదవ్, ఠాగూర్ రాజేష్, కైలాసకోటి గణేష్, రావుల శ్రీనివాస్, మోడం రాజు, కొండ్ల నగేష్, బూరుగుపల్లి రామ్, రాచపల్లి ప్రశాంత్, రవి, శ్రీనివాస్, రజియా, వెంకటస్వామి, రామస్వామి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## చైతన్యలో జోనల్ అబాకస్ పోటీలు

**జగిత్యాల,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా కృష్ణానగర్‌లో గల శ్రీచైతన్య టెక్నో స్కూల్లో సోమవారం అబాకస్,స్టోరీ నారిథన్ (కథ కథన) పోటీలు జోనల్ లెవెల్‌లో కోరుట్ల జగిత్యాల బ్రాంచ్‌లు కలిసి కృష్ణానగర్ శ్రీచైతన్య పాఠశాలలో నిర్వహించడం జరిగింది. అబాకస్‌లో కోరుట్ల,జగిత్యాల బ్రాంచ్‌లు కలిపి 78 మంది విద్యార్థులు పాల్గొని వారి ప్రతిభ కౌశలాలను ప్రదర్శించారు. స్టోరీ నారిథన్‌లో పదిమంది విద్యార్థులు పాల్గొని తమ సృజనాత్మకతను చాటారు. ఈ కార్యక్రమంలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు శ్రీచైతన్య ప్రిన్సిపల్ టి.సచిన్ బహుమతులు అందజేశారు. ఈ పరీక్ష నిర్వహణకు జగిత్యాల ప్రిన్సిపల్ టి.సచిన్,సి బ్యాచ్ ప్రిన్సిపల్ స్వరాజ్ కృష్ణ,ప్రైమరీ కోఆర్డినేటర్ శృతిలయ,ప్రీప్రైమరీ ఇంచార్జ్ లాస్య,జగిత్యాల ప్రైమరీ ఇంచార్జ్ సారిక, కోరుట్ల బ్రాంచ్ ఇంచార్జ్ ఉమారాణి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో ఘనంగా ఎమ్మెల్యే ఈటెల రాజేంధర్ జన్మదిన వేడుకలు

**జగిత్యాల,ప్రభాతవార్త :**



భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేంధర్ జన్మదిన వేడుకలు సోమవారం స్థానిక చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కెరటం, మాజీ మంత్రి భారతీయ జనతా పార్టీ నాయకులు,హుజురాబాద్ ఎమ్మెల్యే జనహృదయ నేత ఈటెల రాజేంధర్‌కు భారత్ సురక్ష సమితి తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షులు మాజీ కౌన్సిలర్ ఎసిఎస్ రాజు,రాష్ట్ర సీనియర్ నాయకులు ఏలగందుల చంద్రశేఖర్,జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం,సిరిపురం గంగారాం,బషెట్టి దుబ్బరాజం,గదాసు భూమయ్య,బడే శంకర్,వేముల దేవారాజం,తుణికి అంజన్న,చిలువేరి అశోక్,కొత్తకొండ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో పట్టుబడిన వాహనాలకు వేలం

**మల్యాల, ప్రభాత వార్త:**



మల్యాల పోలీస్ స్టేషన్‌లో పట్టుబడిన పలు స్క్రాప్ వాహనాలను సోమవారం జగిత్యాల డిఎస్‌పి ప్రకాష్ సమక్షంలో వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా 24 స్క్రాప్ వాహనాలకు కరీంనగర్ కు చెందిన షేక్ అసిఫ్ అనే వ్యక్తి 1,35,500 దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల, కొడిమ్యాల తహశీల్ధార్లు సుజాత, స్వర్ణ, మల్యాల, కొడిమ్యాల, జగిత్యాల ట్రాఫిక్ ఎస్ఐ లు మంద చిరంజీవి, వెంకట్రావు, రామ్ లు పాల్గొన్నారు.

## శ్రీ భక్త అభయాంజనేయ ఆలయ అధ్యక్షులుగా బండారి రాజిరెడ్డి

**జగిత్యాల,ప్రభాతవార్త :**



శ్రీ భక్త అభయాంజనేయ ఆలయం పాలకమండలి కమిటీ ఎన్నికలు ఆలయ సమీపంలోని లిటిల్ ఫ్లవర్స్ పాఠశాలలో కొనసాగగా ప్రధాన ఎన్నికల అధికారిగా మోర భూమరెడ్డి వ్యవహరించగా అధ్యక్షులుగా బండారి రాజిరెడ్డి,కూతురు చంద్రయ్య పోటీపడగా చంద్రయ్యకు 92 ఓట్లు రాగా రాజిరెడ్డికి 142 ఓట్లు పోలయ్యాయి. దీనితో రాజిరెడ్డి 50 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా భూసి రాంరెడ్డి,తిరందాస్ లింగారెడ్డి,బూసి అర్జున్‌కి 124 వోట్లు రాగా సమీప ప్రత్యర్థి రాంరెడ్డికి 70 వోట్లు,లింగారెడ్డికి 41 రాగా రాంరెడ్డిపై అర్జున్ 54 ఓట్ల మెజారిటితో గెలుపొందారు. కోశాధికారిగా జున్ను నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికవగా, ఉపాధ్యా క్షులుగా జున్ను సంతోష్,బూసి వెంకట్‌రెడ్డి పోటీ పడగా మొత్తం 240కి గాను సంతోష్‌కు 117 ఓట్లు రాగా,బూసి వెంకట్‌రెడ్డికి 121 రాగా రెండు చెల్లని ఓట్లు పడ్డాయి. దీనితో సంతోష్‌పై న 4 ఓట్ల మెజారిటితో వెంకట్‌రెడ్డి విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో అధికారులుగా ఎలిగేటి ఈశ్వర్,బుర్ర కిషోర్,మధు,మునీందర్లు విధులు నిర్వహించారు. అనంతరం విజేతలు గెలుపు ఓటములు సహజమే ఐనా అభివృద్ధిపైన అందరం సమన్వయంతో ముందుకు సాగుతామని,ఆలయం అభివృద్ధికి అందరి సలహాలు సూచనలు స్వీకరిస్తూ ముందుకెళ్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తామని ఎమ్మెల్యే దాసరి భరోసా

**ఓదెల, ప్రభాత వార్త:**



ఓదెల మండలం గోపరపల్లి గ్రామంలో దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను పరిశీలించి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం చెల్లిస్తామని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హామీ ఇచ్చారు. సిఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అని నష్టపోయిన రైతులను ఆదుకుంటామని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మెడికల్ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ళ శ్రీనివాస్, ఎంపిపి కునారపు రేణుకాదేవి, రైతు సమితి మండల అధ్యక్షులు కావేటి రాజు, సర్పంచ్ కర్క మల్లారెడ్డి, ఎంపిటిసి గోపు లావణ్య నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ సాయిలు, మహేందర్ రెడ్డి, ఏవో నాగార్జున, బండారి ఐలయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు ఓదెలు, ఉప్పరపల్లి సర్పంచ్ ఓదెలు, గ్రామ పాలకవర్గం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్పీఎస్సీని వెంటనే రద్దు చేయాలి

### జిల్లా కలెక్టర్ వినతి

**జగిత్యాల,ప్రభాతవార్త :**



రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి పిలుపు మేరకు కలెక్టరేట్ ముట్టడి సందర్భంగా జగిత్యాల జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుండా మధు ఆధ్వర్యంలో ( ప్రజావాణి ఉన్నందున) కలెక్టర్‌కు సోమవారం వినతి పత్రం సమర్పించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో టిఎస్పీఎస్సీ ప్రశ్నపత్రం లీకేజీ చేసి 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలను రోడ్ మీదకు తెచ్చి బలి చేసిన టిఎస్పీఎస్సీ చైర్మన్ లీకేజి చేసిన వ్యక్తులను వెంటనే సస్పెండ్ చేసి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని వినతిలో కోరారు. టిఎస్పీఎస్సీ కమిటీని వెంటనే రద్దు చేసి నూతన నియామకం చేపట్టాలని,సిట్టింగ్ హైకోర్టు జడ్జితో న్యాయ విచారణ చేపట్టాలని అన్నారు. ఇక ముందు ఇలాంటివి జరగకుండా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టి నిరుద్యోగులలో అనుమానాలను నివృత్తి చేయాలని, యువజన కాంగ్రెస్ జగిత్యాల జిల్లా తరుపున ప్రభుత్వానికి వినతిని తెలియ జేస్తున్నామని వినతిలో పేర్కొన్నారు.

## బిజిగిరి షరీఫ్ దర్గాలో ఘనంగా ఎమ్మెల్యే ఈటల జన్మదిన వేడుకలు

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**



హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఈటల రాజేందర్ 59వ జన్మదిన వేడుకలు బిజిగిరి షరీఫ్ దర్గాలో సోమవారం జమ్మికుంట మైనార్టీ నాయకుడు మహమ్మద్ నసీరుద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ దర్గాలో మైనార్టీ నాయకుడు మహమ్మద్ నసీరుద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు నిర్వహించి దర్గా కమిటి సోదరులు ప్రత్యేక ప్రార్థనలు (దువా) చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ప్రార్థించారు. ఈ సందర్భంలో బిజిగిరి షరీఫ్ దర్గా ముందు పేద ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎండి. నసీరుద్దీన్, బిజెపి నాయకులు ఎండి. షఫీఖాన్, ఇతర మైనార్టీ నాయకులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి


ముత్తారం, ప్రభాతవార్త.



అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ముత్తారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ బాలాజీ అన్నారు. గత రెండు రోజులుగా కురిసిన వడగళ్ల వర్షానికి దెబ్బతిన్న పంటలను కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు మండల అధ్యక్షులు బాలాజీ సోమవారం పంటలను పరిశీలించారు. ముత్తారం మండలంలో చేతికి వచ్చిన వరి పంటతోపాటు మిర్చి, పసుపు పంటలు పూర్తి నష్టపోయారని, రైతులను ప్రభుత్వం ఆదుకొని రైతులకు ఎకరాకు 20వేల రూపాయల చొప్పన పరిహారం అందించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఆకోజు అశోక్, తోడేటి శశి కుమార్, దామ శ్రావణ్ రైతులున్నారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయశాఖ అధికారులు

ముత్తారం, ప్రభాతవార్త.



గత రెండు రోజులుగా కురిసిన భారీ వడగళ్ల వర్షాలకు నష్టపోయిన రైతుల పంటలను సోమవారం వ్యవసాయ శాఖ అధికారులు వేర్వేరుగా పరిశీలించారు. ఓడేడు, అడవీ శ్రీరాంపూర్, పోతారం గ్రామాల్లో ఎఓ చిందం శ్రీకాంత్ ఆదేశాల మేరకు ఎఇఓలు పంటలను పరిశీలించారు. ఓడేడులో 130 ఎకరాలు, అడవీ శ్రీరాంపూర్‌లో 50 ఎకరాలు, పోతారంలో 22 ఎకరాలు వరి పంట ప్రాథమికంగా నష్టం జరిగినట్లు అంఛనా వేశారు. నివేదికలను ఉన్నతాధికారులకు పంపుతామని ఎఓ చిందం శ్రీకాంత్ తెలిపారు. అంతేగాకుండా వాతావరణ పరిస్థితుల కారణంగా వరిలో మాని పందు తెగులు సోకే అవకాశం ఉందని అన్నారు. రైతులు ముందస్తు జాగ్రత్త చేపట్టిన చర్యలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు నెత్తెట్ల మహేందర్, తుంగాని సమ్మయ్య యాదవ్, సింగల్ విండో వైస్ చైర్మన్ రమణారెడ్డి, ఉప సర్పంచ్ దివాకర్, ఎఇఓలు మౌనిక, హారిక, శ్రీలేఖ రైతులున్నారు.

## దళితబంధు యూనిట్‌ను ప్రారంభించిన వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని గండిలచ్చపేట గ్రామానికి చెందిన చెదల విజయలక్ష్మికి దళితబంధు యూనిట్ కింద మంజూరైన రైస్ డిపోను వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య సిరిసిల్లలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల అభివృద్ధి కోసం దళితబంధును ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు నీరటి బాబు, బల్లెపు సిద్దన్న, బల్లెపు ప్రశాంత్, మల్యాల శ్రీనివాస్, చెదల లక్ష్మణ్, కుక్కల బాలయ్య, శంకర్, నారాయణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బిఆర్ఎస్ నేతకు పరామర్శ

తంగళపల్లి, ప్రభాతవార్త :



ఎల్లారెడ్డిపేట మండలం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అందె సుభాష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా తంగళపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు అందె సుభాష్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా అందె సుభాష్ తొందరగా కోలుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పూర్మాని రామలింగారెడ్డి, కుంబాల మల్లారెడ్డి, గజబీంకార్ రాజన్న, వలకొండ వేణుగోపాలరావు, మాట్ల మధు, ఎసిరెడ్డి రామ్‌రెడ్డి, కోయడ రమేష్, కందుకూరి రామాగౌడ్, కొత్త సంతోష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాములకు నిత్యవసర సరుకులుపంపిణి

ఎలిగేడు,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామంలో ఆంజనేయస్వామి మాల వేసుకున్న స్వాములు వారి రోజువారి బిక్ష చేయడానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని కేసీఆర్ సేవాదళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాక్షులు జూలపల్లి మండల జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ ని సరుకుల కోసం ఆర్థిక సహాయం అందించడం జరిగింది. బీసీ ఉద్యమ నాయకుడు సహాయ అవసరం ఉన్నవారికి సహాయం అందించడానికి ముందుండే యువ నాయకుడు మా లక్ష్మణ్ ని కోరిన వెంటనే గ్రామ స్వాములకు సాయం అందించినందుకు లక్ష్మణ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి లక్ష్మణ్‌న్నకి కొండగట్టు ఆంజనేయ స్వామి కృపాకటాక్షాలతో మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆశీర్వదించిన ఆంజనేయ స్వాములు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు జెట్టి సతీష్, కేసీఆర్ సేవాదళం జిల్లా నాయకులు రాయనవేణి శ్రీనివాస్, బొద్దుల శివకుమార్, ఆకుల తిరుపతి, గుమ్మడి నరేష్, ఐలవేణి రంజిత్, కనకయ్య, కంది సాగర్, తదితరలు పాల్గొన్నారు.

## ఆకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

**- ఎంపీపీ స్రవంతి**

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఆదివారం ఉరుములు మెరుపులతో కూడిన ఆకాల వర్షానికి పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని ఎలిగేడు ఎంపీపీ తానపర్తి స్రవంతి మోహన్‌రావు అన్నారు. సోమవారం ఎలిగేడు, లాలపల్లి, సుల్తాన్‌పూర్, ర్యాకేల్‌దేవ్‌పల్లి, రాములపల్లి గ్రామంల్లో పంట నష్టం జరిగిన పొలాలను ఉమాపతితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఆకారణంగా కురిసిన వర్షాలకు మామిడి మొక్కజొన్న వరి పంటలు పాక్షికంగా నష్టపోయాయని వ్యవసాయ అధికారులతో సర్వే చేయించి ప్రభుత్వానికి నివేదిక అందిస్తామన్నారు. మండలంలో 3318 ఎకరాల వరి 75 ఎకరాల మామిడి తోటలు 15 ఎకరాల కూరగాయాల తోటలకు నష్టం జరిగినట్లు ఏవో ఉమాపతి తెలిపారు. వీరి వెంట అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.




## తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహసభ ఉపాధ్యక్షులుగా పర్శ హన్మాండ్లు

సిరిసిల్ల బ్యూరో, మార్చి 20, ప్రభాతవార్త :



తెలంగాణ ముదిరాజ్ మహసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన పర్శ హన్మాండ్లును నియమిస్తూ సంఘం రాష్ట్ర అద్యక్షులు, శాసనమండలి వైస్ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా హన్మాండ్లు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాద్యత అప్పగించిన ప్రకాష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ముదిరాజ్‌ల అభ్యున్నతికి, సామాజిక, ఆర్థిక, సాంస్రృతిక, రాజకీయ రంగాలలో పురోభివృద్ధికి కృషి చేస్తానని హన్మాండ్లు తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పర్శ హన్మాండ్లను నియమించడం పట్ల సంఘం జిల్లా అద్యక్షులు కోడి అంతయ్య, నాయకులు రాయని ప్రతాప్, పిల్ల రాంగోపాల్, ఈరబోయిన రమేష్, ఒరుగంటి నర్సింలు, శాత్రబోయిన లక్ష్మన్, జజ్జరి రమేశ్, శివంది దెవేందర్, పిటల్ల లింబాద్రి, పిట్ల శ్రీమతి, రాజేందర్, దేవదాస్, స్వామి, మోతె బాబులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల కేంద్రంలో సోమవారం బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలను బీజేపీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ ఉధ్యమకాలంలో ఉధ్యమకారులకు అండగా నిలిచిన నేత రాజేందర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వంగల ఆంజనేయులు, నాయకులు భాసబోయిన ప్రదీప్‌యాదవ్, పిట్టల నరేష్, సింగిరెడ్డి అనిల్‌రెడ్డి, వంగల ప్రశాంత్, వంగల నవీన్ పాల్గొన్నారు.

## రైతుల సౌకర్యార్థం గోదాముల నిర్మాణం

చందుర్తి, ప్రభాతవార్త :



రైతులకు సరఫరా చసే రసాయనిక ఎరువుల బస్తాలను నిల్వ చేసేందుకు అందుబాటులోనే గోదాం నిర్మాణాన్ని చేపడుతున్నట్లు కేడిసిసి డైరెక్టర్, సనుగుల సింగిల్విండో అధ్యక్షులు జలగం కిషన్‌రావు తెలిపారు. చందుర్తి మండలం రామారావుపల్లె గ్రామంలో సనుగుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో గోదాం నిర్మాణానికి కేడిసిసి డైరెక్టర్ కిషన్‌రావు సోమవారం భూమిపూజ చేశారు. గోదాం నిర్మాణానికి స్థలాన్ని ఇచ్చిన స్థలదాత డాక్టర్ ముస్కు ఆనందరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కెడిసిసి డైరెక్టర్, సింగిల్విండో అధ్యక్షులు కిషన్‌రావు మాట్లాడుతూ రైతులకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సేవలను స్థానికంగా అందించేందుకు గోదాంను రూ.6.50 లక్షలతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. రానున్న వర్షాకాలం పంటలకు రసాయనిక ఎరువుల బస్తాలతో పాటు క్రిమిసంహారక మందులను అందజేయాలనే ప్రణాళికలతో తమ

# ఆకాశంలో కారుమబ్బులు.. రైతులకు అకాల గుబులు

- భయపెడుతున్న వానలు - పొట్టదశకు చేరుకున్న వరిపంటలు
- మరో రెండు రోజులు వానలు అంటున్న వాతావరణశాఖ
- ఏపుగా కాసిన మామిడి పంట - ఆందోళన చెందుతున్న మామిడి, వరి రైతులు





**కోనరావుపేట,ప్రభాతవార్త:** గత వారం రోజులుగా ఆకాశంలో మారుతున్న వాతావరణ మార్పులతో రైతుల గుండెల్లో గుబులు మొదలైంది. ఆరు గాలం కష్టపడి పండించిన పంట చేతికందే సమయంలో అకాల వానలతో పంటలన్నీ నష్టపోతమనే ఆందోళన రైతుల్లో ప్రారంభమైంది. మరో రెండు రోజులు వానలు ఉన్నాయనే వాతావరణ శాఖ ప్రకటన విడుదల చేయడంతో మరింత రైతుల్లో భయం కలుగుతుంది. వరి, మామిడిపంటలు గత నాలుగు రోజులు నుంచి కురుస్తున్న అకాల వర్షాలతో పంటలు నేలకోరుగుతున్నాయి. కానీ అకాల వానలతో పంటలకు ఎలాంటి నష్టం వాటిల్లకపోయినప్పటికి, మరో రెండు రోజులు వానలు ఉన్నాయనే విషయమే రైతుల్లో ఆందోళన కలిగిస్తుంది. కోనరావుపేట మండలంలో ఈ సీజన్‌లో ఎక్కువగా వరి పంటను సాగు చేసిన రైతులు,అకాల వానలు బారిన పంటలు పడకుండా ఉండాలని ఆకాశం వైపు ఆశగా చూస్తున్నారు. గంట గంటకు ఆకాశంలో కారుమబ్బులు కమ్ముకోవడంతో పంటలన్నీ ధ్వంసం అవుతాయని బిక్కు బిక్కుమంటూ రైతులు ఉన్నారు. మండలంలోని నిమ్మపల్లి, కొండాపూర్,వట్టిమల్ల, గిరిజన తండాలు, నిజామాబాద్, కనగర్తి, సుద్దాల,బావుసాయిపేట,కోనరావుపేట, మామిడిపల్లి,వెంకట్రావుపేట, ధర్మారం గ్రామాల్లో అధికంగా వరి పంటలు సాగు చేశారు. అదేవిధంగా రామన్నపేట,నాగారం, కొలనూర్ గ్రామాల్లో మామిడి పంటలు అధికంగా ఉన్నాయి. అకాల వానలతో మామిడికాయలు నేలరాలితే, బారీగా నష్టపోతమని రైతులు వాపోతున్నారు. ఇటీవల కురిసిన ఈదురు గాలులతో కొంత వరకు మామిడి నేలరాలిన పెద్ద నష్టం ఏమి కాలేదని, కానీ మరో రెండు రోజుల్లో వానలు కురుస్తే, నష్టపోతమని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రతి యాసంగి సీజన్‌లో అకాల, వడగండ్ల వానలు కురియడం సాధరణమే, కానీ రెండు రోజులు కురిసే వానలతో పంటలు నష్టం చేయకపోతే రైతులకు ఊరట లభించినట్లే.లేకుంటే అకాల వానలతో రైతులకు నష్టం జరిగే పరిస్థితి ఉంది. ఇప్పటికే అప్రకటిత కరెంట్ సరఫరాతో రైతులు పంట పొలాలకు నీరందించేందుకు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. అప్పులు చేసి పంటలను పండిస్తే, అకాల వర్షంతో చివరికి కన్నీళ్లు మిగిలే పరిస్థితి నెలకొందనీ రైతులు ఆవేదన చెందుతున్నారు.ఈ రెండు రోజులు వానలు కురియకుండా ఉంటే రైతులు అకాల గండం నుంచి గట్టేక్కినట్లేని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## సింగరేణి బి గెస్ట్‌హౌస్‌లో తాత్కలికంగా ఐటి పార్కును ఏర్పాటు చేసేందుకు అనుమతించాలి



**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖనిలోని సింగరేణి బి గెస్ట్‌హౌస్‌లో తాత్కలికంగా ఐటి పార్కును ఏర్పాటు చేయడం కోసం అనుమతించాలని సింగరేణి సిఅండ్ఎండి నడిమెట్ల శ్రీధర్‌ను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సోమవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి కోరారు. సింగరేణి బి గెస్ట్‌హౌస్‌లో ఐటి పార్క్‌కు అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని కోరారు. అదేవింగా నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## రాజన్న ఆలయంలో వైభవంగా మహాలింగార్చన




**వేముల వాడ, ప్రభాతవార్త :** వేముల వాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం మాస శివరాత్రి సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. శ్రీస్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం గావించారు. పరివార దేవతార్చనలు, సదస్యం నిర్వహించారు. సాయంత్రం కల్యాణ మండపంలో స్థానాచార్యులు అప్పాల భీమాశంకర శర్మ ఆధ్వర్యంలో అర్చకుల వైభవంగా మహాలింగార్చన గావించారు.

# అన్నారం బ్యారేజీ ముంపుగ్రామాల రైతులకు న్యాయం చేయండి


- నష్టపరిహారం కోసం నాలుగు గ్రామాల రైతుల ఆందోళన

**మంథని - ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత ్మకంగా నిరి ్మంచిన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా అన్నారం బ్యారేజీ మూలంగా మంథని మండలంలోని నాలగు గ్రామాలకు చెందిన రైతుల భూములు ముంపునకు గురవుతున్నాయని దీనితో తాము తీవ్రంగా నష్టపోతున్నామని తమకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మంథని పట్టణంలో ధర్నా నిర్వహించారు. మండలంలోని ఆరెంద, మల్లారం, ఖాన్‌సాయిపేట, అమ్మగారిపల్లె గ్రామాలకు చెందిన దాదాపు 200 ఎకరాల వ్యవసాయ భూమి ముంపుకు గురవుతుండటంతో తాము వ్యవసాయం చేసుకునే పరిస్థితి లేదని అదేవిధంగా ఆర్థిక పరిస్థితులనేపథ్యంలో అమ్ముకుందామన్న ఎవరూ కొనేపరిస్థితి లేదని దీనితో తాము గత 5సంవత్సరాల నుండి తీవ్రంగా ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపైన అనేకసార్లు ప్రజాప్రతినిదుల చుట్టు, అధికారుల చుట్టుతిరిగి విసిగి వేసారి పోయామని వారు అన్నారు. ప్రభుత్వం ఈ భూములకు అవార్డు ప్రకటించి నష్టపరిహారంచెల్లించే విధంగా చూస్తామని చెప్పినను అది కార్యరూపం దాల్చుటం లేదన్నారు. తాము గత 5సంవత్సరాల నుండి క్రాప్ హాలీడేను ప్రకటించాల్సి వస్తుందన్నారు. ముంపునకు గురవుతున్న తమ వ్యవసాయ భూములను వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేసేవిధంగా చర్యలుతీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. గత 5సంవత్సరాల నుండి క్రాప్‌హాలీడేగా ప్రకటిస్తున్న భూములకు ప్రభుత్వ తక్షణమే నష్టపరిహారం చెల్లిస్తూ తమ భూములను ప్రభుత్వం కొనుగోలుచేయాలని వారు డిమాండ్ చేశారు. మంథని అంబేద్కర్ చౌరస్తాలో దాదాపు 3గంటల మేరకు రైతులు ఆందోళన చేయటంతో రెండు వైపులా వాహనాలు భారీగా నిలిచిపోయి ట్రాఫిక్ స్థంబించిపోయింది. కాగా రైతుల ఆందోళనతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంథని తాహసీల్దార్ బండి ప్రకాశ్ రైతుల వద్దకు వారి సమస్యలను విని వారి నుండి వినతిపత్రం తీసుకున్నారు. దీనిపైన తాము ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెలుతామని తాహసీల్దార్ ప్రకాశ్ తెలిపారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా మంథని ఎస్సై వెంకటేశ్వర్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు స్వరూప్‌రెడ్డి, ఆరెంద సర్పంచ్ శ్రీకళ, మాజీ సర ్పంచ్ నూకల బానయ్య, మాజీ ఎంపిటిసి సత్యనారాయణరెడ్డి, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, మండల కాంగ్రెస్ అద్యక్షుడు సెగ్గ ం రాజేశ్, కాంగ్రెస్ కిసాన్‌సెల్ నాయకుడు శశిభూషణ్ కాచే, బిజెపి నాయకుడు చిలువేరి సతీష్ తో పాటు ఆరెంద, మల్లారం, ఖాన్‌సాయిపేట, అమ్మగారిపల్లి గ్రామాలకు చెందిన రైతులు, మహిళలు పాల్గొన్నారు.





## ప్రశాంతంగా ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షలు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లాలో 29 పరీక్ష కేంద్రాల్లో ప్రథమ సంవత్సర జనరల్ విద్యార్థులకు గణితం వృక్షశాస్త్రం,రాజనీతి శాస్త్రం,ఒకేషనల్ విద్యార్థులకు పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.జిల్లాలో 18 పరీక్షా కేంద్రాలలో సిట్టింగ్ స్క్వాడ్,ఫ్లయింగ్ స్క్వాడ్,డిఈసి బృందాలు తనిఖీ చేశాయి.విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలకు హాజరుకావాలని ఒక నిమిషం ఆలస్యం నిబంధన ఉండుటవలన సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని జిల్లా పరీక్షల కన్వీనర్ బి.నారాయణ సూచించారు.ఇత్తిడికి లోనయ్యే విద్యార్థులు టెలి మానస్ 14416కు ఫోన్‌చేసి సలహాలు జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేయబడిన కంట్రోల్ రూమ్ నెంబర్ 18004257620 ఫోన్ చేసి ఏదైనా సమస్య ఉంటే పరిష్కరించుకోవాలన్నారు. సోమవారం కోరుట్లలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళశాల,బాలుర జూనియర్ కళాశాలలను డిఈసి కన్వీనర్ తనిఖీ చేశారు.

## ప్రభుత్వం నిరుద్యోగ భృతి కల్పించాలి

- టిఎస్పీఎస్సీ పరీక్ష క్వాలీఫై అయిన నిరుద్యోగులకు
- ఒక్కొక్కరికి రూ.1 లక్ష పరిహారం ఇవ్వాలి
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రైవేట్ రంగంలో 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తాం
- సిట్టింగ్ జడ్జి ఆధ్వర్యంలో సిట్ విచారణ చేపట్టాలి
- తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర ఏర్పాటులో ప్రసార సాధనాల పాత్ర ఎనలేనిది
- ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రసార సాధనాల పారదర్శకత కీలకం
- ప్రసార సాధనాలపై దాడులను ప్రజాస్వామ్య వాదులు ఖండించాలి
- కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రభుత్వం నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కల్పించాలని,టిఎస్పీఎస్సీ లో క్వాలిఫై అయినా ప్రతి విద్యార్థికి లక్ష రూపాయలు అందజేయాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో సోమవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ టిఎస్పీఎస్సీ పేపర్ల లీకేజితో లక్షలాది మంది నిరుద్యోగ యువత క్షోభ పడుతోందని,చైర్మన్ జనార్ధన్‌రెడ్డి రాజీనామా చేయకుండా ఇంకా కుర్చీ పట్టుకొని వేలాడడం సిగ్గుచేటు అన్నారు.కాన్ఫిడెన్సియల్ గదిలోకి ప్రవీన్ రాజశేఖర్ వెళ్లడం చైర్మన్ వైఫల్యం కాదని ప్రశ్నించారు.గతంలో జనార్ధన్ రెడ్డి కమిషనర్‌గా ఉన్నప్పుడే ఇంటర్మీడియట్ మూల్యాంకనంలో సైతం 60 వేల మార్కు సీట్లు తప్పిదాలు జరిగాయని,సుమారు 30 మంది విద్యార్థులు ఆత్మబలిదానాలు చేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు.టిఎస్పీఎస్సీ పేపర్ లీకేజికి భాద్యత వహించాల్సిన చైర్మన్ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలోనే విచారణ చేపడితే వాస్తవాలు ఎలా వెలుగులోకి వస్తాయని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రశ్నించారు.టిఎస్పీఎస్సీ పేపర్ లీకేజితో లక్షలాది మంది నిరుద్యోగ యువత విశ్వాసం కోల్పోయి,నైరాశ్యంలో ఉంది.సిట్టింగ్ జడ్జి పర్యవేక్షణలో సీటు విచారణ చేపట్టి వాస్తవాలను వెలికి తీయాలి.యువతలో విశ్వాసం నింపాల్సిన బాధ్యత సిఎం కెసిఆర్‌పై ఉందని అన్నారు.తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటు కోసం స్థలం,నీరు,విధ్యుత్ రాయితీలు ఇస్తున్నా ఉపాధిలో రిజర్వేషన్ కల్పించకపోవడంతో తెలంగాణ నిరుద్యోగ యువతకు ఉపాధి లభించడం లేదన్నారు.ప్రైవేట్ రంగంలో తెలంగాణ వాటా ఎంతో చెప్పాలని చట్టసభల్లో ప్రశ్నిస్తే తమ వద్ద వివరాలు అందుబాటులో లేవని మంత్రి కెటిఆర్ చెప్పారని,మరో సందర్భంలో మంత్రి హరీష్ రావుని ప్రశ్నిస్తే కేటరింగ్ సర్వీస్‌లో ఉన్నాయి కాదా అని ఎద్దేవా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.సిరిసిల్లలో నవీన్ అనే యువకుడు బలవన్మరణానికి పాల్పడితే ఆయన కుటుంబ సభ్యులను మంత్రి కేటీఆర్ ఆదుకుంటానని భరోసా ఇవ్వడం సంతోషకరమని,కానీ కొట్లాడి ఆత్మబలిదానాలతో సాధించుకున్న తెలంగాణలో ఒక నిరుద్యోగ యువకుడు బలవన్మరణానికి పాల్పడితే కానీ ఆ కుటుంబానికి ఆసరా లభించని దుస్థితి బాధకరమన్నారు. వాస్తవాలు మాట్లాడితే రాజకీయం చేస్తున్నామంటున్నారు. ప్రసార సాధనాలపై ఆంక్షలు,చర్యలు సరికాదన్నారు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి.ప్రజాస్వామ్య విలువలు కాపాడేందుకు,వెన్నంటి ఉంటామని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో పిసిసి సభ్యులు గిరినాగభూషణం,పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ బండ శంకర్,మాజీ కౌన్సిలర్ గాజుల రాజేంధర్,కౌన్సిలర్ నక్క జీవన్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొత్తమోహన్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధర రమేష్‌బాబు,పిసిసి ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ చాంద్‌పాషా,గుంటి జగదీశ్వర్,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా మధు,మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మన్సూర్,పట్టణ అధ్యక్షుడు నేహాల్,బర్ల గంగాధర్,మహిపాల్,రాజేష్ పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్**

**- కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు**



**కరీంనగర్, ప్రభాతవార్త :** అకాల వర్షాలు, వడగళ్ల వానలతో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ పార్లమెంట్ సభ్యుడు పొన్నం ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరీంనగర్ కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కర్ణన్‌కు కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గత మూడు రోజుల నుండి కురుస్తున్న అకాల వర్షాలు, వడగళ్ల వానలతో జిల్లా రైతాంగానికి తీవ్రంగా నష్టం జరిగిందన్నారు. పలు ప్రాంతాల్లో వరి పంట దెబ్బతినడం, మామిడి పూత, కాయలు రాలిపోవడం, పత్తి, మొక్కజొన్న, కూరగాయల పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయి విలపిస్తున్నారని తెలిపారు. నష్టాన్ని వెంటనే అంచనా వేయడానికి నష్టం వాటిల్లిన ప్రాంతాలను సందర్శించి, జరిగిన నష్టంపై నివేదిక రూపొందించి ఆ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాలన్నారు. నష్టానికి పరిహారం అందించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులకు అకాల వర్షాలతో జరిగిన నష్టాన్ని అంచనా వేయకుండా, నష్ట పాలిత ప్రాంతాలను సందర్శించి వారికి మనోధైర్యం కలిగించకుండా రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, ప్రభుత్వంలోని ఇతర ప్రజాప్రతినిధులు వారి నాయకురాలు లిక్కర్ స్కాం వ్యవహారంపై ప్రెస్ కాన్ఫరెన్స్‌లు నిర్వహించడం, ధర్నాలు చేయడం చాలా దురదృష్టకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి రాష్ట్రంలో ఆనాడు తుపాను సంభవిస్తే కోరుట్ల ప్రాంతంలో నష్టం జరిగిన ప్రాంతాలను సందర్శించి నష్ట పరిహారం అందజేయడం జరిగిందని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా అకాల వర్షాలు, వడగండ్ల వానలతో పంజాబ్, ఉత్తర ప్రదేశ్ తదితర రాష్ట్రాలలో రైతాంగం తీవ్రంగా నష్టపోయి ఉంటే ఆ రాష్ట్రాలలో జాతీయ విపత్తు కింద పరిగణించి ఆదుకుంటుంటే తెలంగాణ మాత్రం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్‌ఎస్ నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడానికే సరిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ కేవలం అధికారంలోకి రావాలని మతతత్వ, విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం తప్ప కేంద్రం నుండి పైసా తీసుకువచ్చేది లేదని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తున్నామన్నారు. అకాల వర్షాలు, వడగండ్ల వానలతో నష్టపోయిన రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఆదుకోకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులకు అండగా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మేడిపల్లి సత్యం, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పిసిసి నాయకుడు వైద్యుల అంజన్ కుమార్, కాంగ్రెస్ నాయకులు మేనేని రోహిత్ రావు, పురం రాజేశం, ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, ముద్దం తిరుపతి, ముద్దసాని రంగన్న, మహేశ్వర్ రెడ్డి, కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్య, రాజిరెడ్డి, దన్ను సింగ్, సలీముద్దీన్, పొరండ్ల రమేష్, పూదరి శివ, ముక్క భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

**- ఎమ్మెల్యే సుంకే రవిశంకర్**



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంతో పాటు పలు గ్రామాలలో కురిసిన అకాల వడగండ్ల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకుంటామని రైతులు ఆందోళన చెందవల్సిన అవసరం లేదని చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అన్నారు. ఈ మేరకు మండలంలోని పలు గ్రామాలలో అధికారులతో కలిసి పంట నష్టపోయిన పోలాలను సందర్శించి మాట్లాడారు. మామిడి, మిర్చి, ఇతరాత్ర పంటలకు నష్టం వాటిల్లిందని అధికారులు నష్టపరిహార అంచన ప్రతిపాదనలు తక్షణమే సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేయాలని అధికారులను అదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తుందని అన్నారు. నష్టపోయిన పంటను సర్వేచేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని అన్నారు. అధికారులు ఏ ఒక్క రైతును వదలకుండా పంట నష్టాన్ని అంచనా వేసి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చెపట్టి ప్రభుత్వానికి నివేదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచ్‌లు ఎంపిటిసిలు ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గోన్నారు.

# ఆత్మీయ సమ్మేళనాలు విజయవంతం చేయాలి

**- నేడు జిల్లా విస్తృత స్థాయి సమావేశం - బిఆర్‌ఎస్ జిల్లా ఇంఛార్జి బస్వరాజు సారయ్య**



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :** కరీంనగర్ జిల్లా కేంద్రంలో నేడు నిర్వహించనున్న బిఆర్‌ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం, నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనాలను విజయవంతం చేయాలని బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా ఇంఛార్జి బస్వరాజు సారయ్య పిలుపునిచ్చారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గ స్థాయి వారీగా ఏర్పాటు చేయనున్న ఆత్మీయ సమ్మేళనాలు, విస్తృత స్థాయి సమావేశాలపై సోమవారం మీ సేవ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు జి.వి.రామకృష్ణరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కరీంనగర్ నియోజకవర్గంలో నిర్వహించనున్న కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా బస్వరాజు సారయ్య మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి పార్టీ బలోపేతమే లక్ష్యంగా పార్టీలో పనిచేసే కార్యకర్త నుండి రాష్ట్రస్థాయి నాయకులు, ప్రజాప్రతినిధుల మధ్య అనుబంధాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం మొదట కరీంనగర్ పట్టణంలోని వి.కన్వెన్షన్ హాల్‌లో ఉదయం 11 గంటలకు జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే ఏప్రిల్ 13 లోపు నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనాలు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. కరీంనగర్ నియోజకవర్గ స్థాయిలో మంత్రి గంగుల కమలాకర్ అధ్యక్షతన మొత్తం ఆరు ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో కరీంనగర్ పట్టణంలో మూడు, కొత్తపల్లి రూరల్‌లో ఒకటి, కొత్తపల్లి టౌన్‌లో ఒకటి, కరీంనగర్ రూరల్‌లో ఒకటి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమ్మేళనాలలో క్షేత్రస్థాయిలో పని చేస్తున్న సాధారణ కార్యకర్త నుండి రాష్ట్ర స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధుల వరకు ఇందులో భాగస్వాములు అయ్యేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో కరీంనగర్ నగర మేయర్ యాదగిరి సునిల్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రెడ్డవేణి మధు, ఎంపిపి తిప్పర్తి లక్ష్మయ్య, కొత్తపల్లి మున్సిపల్ ఛైర్మన్ రుద్రరాజు, బిఆర్‌ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, పార్టీ మండల అధ్యక్షుడు శ్యామ్ సుందర్ రెడ్డి, కాసారపు శ్రీనివాస్ గౌడ్, డిసిఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఫక్రోద్దీన్, జడ్పీ కో ఆప్షన్ సాబీర్, జిల్లా నాయకులు పిట్టల రవీందర్, వాసాల రమేష్, యూత్ నగర అధ్యక్షుడు దీకొండ కుల్దీప్ వర్మ, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు శంకర్, రాజేశ్వర రావు, ఉప సర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, మంద రాయమల్లు, గంగాధర చందు, ఆరే రవి గౌడ్ పాల్గొన్నారు.

# జాతీయ ఉగాది పురస్కారం అందుకున్న చత్రపతి

**- విశ్వతేజం పుస్తకం ఎంపిక - బెంగళూరులో అవార్డు ప్రధానం**



**చొప్పదండి ప్రభాతవార్త:** ప్రముఖ పుస్తక రచయిత సినిమా పాటల రచయిత తెలుగు బాషా పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు తెలంగాణ జాగృతి నాయకులు తాళ్లపల్లి చత్రపతి శ్రీనివాస్‌కు జాతీయ స్థాయి ఉగాది పురస్కారం లభించింది. ఈ మేరకు కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరులో ఆదివారం కర్ణాటక తెలుగు రచయితల సమాఖ్య ఇండోనేషియా అకాడమీ విద్యా సంస్థలు డీఆర్ ఆకాడమీ సంయుక్త ఆద్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి ఉగాది ఆవార్డుల ప్రధానోత్సవంలో చత్రపతికి ఆవార్డును ప్రధానం చేశారు. ముఖ్య అథితివి.వి. లక్ష్మినారాయణ సిబిఐ మాజీ డైరెక్టర్ సంస్థ నిర్వహకులు అవార్డును ప్రధానం చేశారు. చత్రపతి కలం నుంచి జాలువారిన విశ్వతేజం పుస్తకం ఈ ఆవార్డుకు ఎంపికైంది. పుస్తకంలో విశ్వానికి సంబందించిన అంశాలను సమాజానికి అందించాలని సంకల్పం అందులో పొందుపరిచిన అంశాలు సమాజానికి పైప్తమని పలువురు వ్యక్తులు కొనియాడారు. ఈ సందర్భంగా ఉగాది జాతీయ స్థాయి పురస్కారం గ్రహిత తాళ్లపల్లి చత్రపతి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ అవార్డు మరింత బాద్యతను పెంచిందని అన్నారు. సమాజంలో రుగ్మతలను రుపు మాపేందుకుతనవంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. తాను రచించిన ఎన్నో రచనలు సమాజానికి మంచి చేసేవిగా ఉన్నాయనిఅన్నారు. ఈ సందర్బంగా తనకు అవార్డు ప్రదానం చేసిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎకరాకు లక్ష రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలి

**చొప్పదండి ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన వడగళ్ల వానలకు చొప్పదండి అసెంబ్లి పరిధిలో రైతులు పూర్తిగా దెబ్బ తిన్నారని ఎకరాకు లక్ష రూపాయల నష్ట పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని బిజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు చొప్పదండి మండల ఎంపిటిసిల ఫోరం అద్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి స్థానిక ఎంపిటిసి బత్తుల లక్ష్మినారాయణ, బిజేపి కిసాన్ మోర్చా జిల్లా అద్యక్షులు అన్నాడి రాజిరెడిలతో కలిసి మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో వడగళ్ల వానకు దెబ్బతిన్న మామిడి, మొక్కజొన్న, వరి పంటలను పరిశీలించారు. రైతులు పెట్టుబడులు పూర్తిగా పెట్టి కోత దశలో రాళ్ల వాన పడడంతో అన్నదాత తీవ్ర ఆందోళనలతో ఉన్నారని అన్నారు. దేశ వ్యాప్తంగా అమలవుతున్న ఫసల్ భీమా యోజన తెలంగాణాలో ఎందుకు అమలు చేయడం లేదని కెసిఆర్ ప్రభుత్వం సమాదానం చెప్పాలని దేశంలోని బిజేపి ఇతర రాష్ట్రాల్లో కూడా రైతులకు పంటల బీమ పథకం అమల్లో ఉందని దురదృష్టవశాత్తు తెలంగాణ ప్రభుత్వం ఫసల్ బీమా యోజన అమలు చేయకుండా రైతులకు బిఆర్‌ఎస్‌ప్రభుత్వం తీరని ద్రోహం చేస్తుందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్లాపూర్ ఎంపిటిసి బత్తుల లక్ష్మినారాయణ, బిజేపి కిసాన్ మోర్చా జిల్లా అద్యక్షులు అన్నాడి రాజిరెడ్డి, బిజేపి మండల పార్టీ అద్యక్షులు మావురం సుదర్శన్‌రెడ్డి, కిసాన్ మోర్చా మండల అద్యక్షులు కొలిమికుంట ఎంపిటిసి తోట కోటేష్, జిల్లా ఉపాధ్యాక్షులు దొంతిసారపు సంపత్, ఒబిసి మోర్చా మండల అద్యక్షులు పెద్ది వీరేశం, శ్రీకాంత్ గౌడ్, ఎరుకల తిరుపతి గౌడ్, మ్యాకల రాములు, కంకణాల సంతోష్, రైతులు ఎడవెల్లి రాజిరెడ్డి, రెవెల్లి బాలయ్య, మండల లక్ష్మయ్య, వెంకటస్వామి, శనిగరపు రాజేశం, గూడూరి స్వామి రెడ్డి, రామడుగు కొమురయ్య తదితరులు పాల్గోన్నారు.



# నేరెళ్ళ హైస్కూల్‌ను సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలం నేరెళ్ల ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి రమేష్ సోమవారం సందర్శించారు. ప్రీ ఫైనల్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులను పరీక్ష హాల్లో గమనించి అభ్యాస దీపికలను తప్పనిసరిగా ప్రాక్టీస్ చేయాలని, ఉపాధ్యాయులతో అనుసంధానమై అన్ని సబ్జెక్టుల అనుమానాలు నివృత్తి చేసుకోవాలని, ప్రత్యేక తరగతులు నాలుగు గంటల వరకు అందరూ తప్పనిసరిగా హాజరై తమ తమ సందేహాలను నివృత్తి చేసుకుంటూ పరీక్షలలో సులభంగా ఎ1(10/10) జీపీఎ పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ప్రీ ఫైనల్ జవాబు పత్రాలను త్వరితగతిన మూల్యాంకనం చేసి విద్యార్థుల లోటుపాట్లను సరిచేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.



# గల్ఫ్ వలసల అవగాహన డిమాండ్ల పోస్టర్ విడుదల

**వేములవాడ, ప్రభాతవార్త :**
వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద సోమవారం గల్ఫ్ వలసల అవగాహన పోస్టర్‌ను తెలంగాణ బిజెపి ఎన్నారై సెల్ గల్ఫ్ మిడిల్ ఈస్ట్ కన్వీనర్ నరేంద్ర పన్నీరు విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణతో కలిసి ఆయన మాట్లాడుతూ సమగ్ర ఎన్నారై, మైగ్రేషన్ పాలసీలో భాగంగా తెలంగాణ గల్ఫ్ వలస కార్మికుల రక్షణ, సంక్షేమం కొరకు తెలంగాణ గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి నరేంద్ర పన్నీరు విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం గల్ఫ్ మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి రూ.500 కోట్ల వార్షిక బడ్జెట్ కేటాయించాలని, రేషన్ కార్డుల నుండి, ఓటర్ లిస్టు నుండి గల్ఫ్‌కు వెళ్లిన వలస కార్మికుల పేర్లు తొలగించవద్దని కోరారు. హైదరాబాదులో



సౌదీ అరేబియా, యుఏఈ, కువైట్ దేశాల కాన్సులేట్‌లు(రాయబార కార్యాలయాలు) ఏర్పాటు అయ్యేలా కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని నరేంద్ర కోరారు. ప్రవాస భారతీయ భీమా యోజన అనే 10 లక్షల విలువైన ప్రమాద భీమా పథకంలో సహజ మరణంను కూడా చేర్చాలని కేంద్రాన్ని విజ్ఞప్తి చేశారు. విదేశాల నుండి వాపసు వచ్చినవారు జీవితంలో స్థిరపడటానికి పునరావాసం, పునరేకీకరణ కొరకు ప్రత్యేక పథకాల రూపకల్పన చేయాలని, జైళ్లలో మగ్గుతున్న ప్రవాసులకు న్యాయం సహాయం (లీగల్ ఎయిడ్) ఇవ్వాలనికోరారు. గల్ఫ్ దేశాల్లో ఇబ్బందుల్లో ఉన్న కార్మికుల సహాయం కోసం సలహా కోసం ఢిల్లీలోని ప్రవాస భారతీయ సహాయత కేంద్రం వారి ల్యాండ్ లైన్ నెంబర్ లు +91 114050 3090, +91 11 26885021కు కాల్ చేయాలని సూచించారు. టోల్ ఫ్రీ నెంబర్లు 1800113090 హైదరాబాద్‌లోని క్షేత్రీయ ప్రవాసి సహాయత కేంద్రం +914027772557, నరేంద్ర పన్నీరు +918179987893కు కాల్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎంపీపీ బండ మల్లేశం, వేములవాడ అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్‌బాబు, మాజీ సెస్ చైర్మన్ అల్లాడి రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, చందుర్తి బిజెపి మండల అధ్యక్షులు పొంశెట్టి రాకేష్, గోపు బాలరాజు, చందుర్తి మండల ఉపాధ్యక్షులు వంకాయల కార్తీక్, చందుర్తి బిజెవైఎం అధ్యక్షులు శ్రీకాంత్, 150 కి పైగా బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మర్రిగడ్డ ప్రభుత్వ పాఠశాలలో ప్రపంచ పిచ్చుకల దినోత్సవం

**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండలం మర్రిగడ్డ ప్రభుత్వ పాఠశాలలో ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సంపతి రమేష్ పిచ్చుకల ప్రాముఖ్యతపై విద్యార్థులకు చిత్రలేఖనం నిర్వహించి వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా సంపతి రమేష్ మాట్లాడుతూ మానవులు-పిచ్చుకల మధ్య విడదీయరాని బంధం ఉందని ఇవి మెత్తని పీచుతో గూడు కట్టుకొని ఆ గూడులో గుడ్లను పొదగడం, నోటితో ఆహారాన్ని తెచ్చి తన పిల్లలకు అందిస్తుంటాయన్నారు. సాంకేతిక పరిజ్ఞానం వీటి మనుగడకు శాపంగా మారిందని, ముఖ్యంగా సెల్‌ఫోన్ తరంగాల రేడియేషన్, కాలుష్యం, పంట పొలాల్లో రసాయనాల కారణంగా ప్రకృతి నుంచి ఇవి కనుమరుగవుతున్నాయన్నారు. పిచ్చుకలు జీవవైవిధ్య సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని పిచ్చుక చిన్నదే... అయినా దీన్ని బ్రతికించుకోవాలి. అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిమిత రీతిలో ఉపయోగించి, కాలుష్యాన్ని తగ్గించాలని, లేకుంటే మనిషితో కలిసి జీవించే పిచ్చుక పూర్తిగా అంతరించిపోయే పరిస్థితి మరెంతో దూరం లేకపోలేదన్నారు. అప్పుడు భవిష్యత్తు తరాలకు పిచ్చుక బొమ్మను చూపించే పరిస్థితి రానుందని అలాంటి పరిస్థితి రాకుండా ఉన్న పిచ్చుకలపైనా కాపాడుకోవాలన్నారు. విద్యార్థులు బాల్యదశ నుంచి పక్షుల పట్ల ప్రేమ, దయ కలిగి వాటికి



నీటిని, ఆహార గింజలను అందించి వాటి సంరక్షణలో భాగస్వాములు కావాలన్నారు. ఈ పిచ్చుకల ప్రాధాన్యతను గుర్తించిన భారత ప్రభుత్వం తపాలా బిళ్లలను కూడా విడుదల చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రేణుక, అఖిల, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 15 క్వింటాళ్ల పిడిఎస్ రైస్‌ను పట్టుకున్న రాజన్న సిరిసిల్ల టాస్క్‌ఫోర్స్ పోలీసులు



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
అక్రమంగా తరలిస్తున్న 15 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని రాజన్న సిరిసిల్ల టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆదేశాల మేరకు సోమవారం టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ మారుతి తన సిబ్బందితో కలిసి నమ్మదగిన సమాచారం మేరకు తంగళపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన పి.శంకర్, కె.శ్రీనివాస్ అనే ఇద్దరు వ్యక్తులు ఎపి36ఎక్స్1035, ఎపి15టిఎ1392 నెంబరు గల ఆటోలలో ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా జిల్లెల్ల గ్రామ శివారులో వారిని పట్టుకొని ఆటోలు, రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని వారిని అదుపులోకి తీసుకొని తదుపరి చర్యల నిమిత్తం వారిని, ఆటోలను, పిడిఎస్ రైస్‌ను తంగళపల్లి పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ ఎస్ఐలు మాట్లాడుతూ పేదలకు అందాల్సిన ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసినా రవాణా చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ఎస్ఐలు మారుతి, రాజేష్, తిరుపతి, మహిపాల్ ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండలంలోని గండిలచ్చపేట గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు సర్పంచ్ నీరటి లక్ష్మీ చ ఏతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బల్లెపు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, బిఆర్ఎస్ నాయకులు నీరటి బాబు, ప్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్, కోఆప్షన్ సభ్యులు బల్లెపు ప్రశాంత్, వార్డు సభ్యులు వరికంటి నారాయణ, కత్తెర శంకర్, బల్లెపు దేవయ్య, చేదల దేవయ్య, పడిగె నారాయణ, పడిగె శ్రీనివాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లీకేజీకి బాధ్యత వహిస్తూ కేటిఆర్ రాజీనామా చేయాలి

**వేములవాడ, ప్రభాతవార్త :**



టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రాల లీకేజీకి బాధ్యత వహిస్తూ మంత్రి కేటిఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పిలుపు మేరకు వేములవాడలో బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం బిజెపి నాయకులు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వం మంత్రి కేటిఆర్ వెంటనే రాజీనామా చేయాలని, పేపర్ లీకేజీ ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. పరీక్షలు రాసిన నిరుద్యోగులకు ఈ రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు పరిహారం ప్రకటించాలన్నారు. ఈ దీక్షలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, ఎంపీపీ బండ మల్లేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, మాజీ సెస్ చైర్మన్ అల్లాడి రమేష్, అధికార ప్రతినిధులు గోపు బాలరాజు, ముప్పిడి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్‌లు రేగుల సంతోష్‌బాబు, రూరల్ అధ్యక్షులు జక్కుల తిరుపతి, మండల అధ్యక్షులు వెంకటేశ్వరరావు, పొంచెట్టి రాకేష్, గొట్టె రామచంద్రం, నాయకులు అన్నారం శ్రీనివాస్, హరీష్, గడ్డమీద శ్రీనివాస్, మోర్చల జిల్లా అధ్యక్షులు, అసెంబ్లీ స్థాయి బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వడగండ్ల వానతో రైతులకు కన్నీళ్లే మిగిలాయి

**- ఏళ్ళ బాల్‌రెడ్డి**



ముస్తాబాద్, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ళ బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. అనంతరం రైతులను ఓదార్చి పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి కాంగ్రెస్ నాయకులు మీడియాతో మాట్లాడుతూ వడగండ్ల వానతో రైతులకు కన్నీళ్ళే మిగిలాయని ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పంట నష్టం జరిగితే అధికారులచే అంచనా వేయించి నివేదిక అందగానే రైతులకు నష్టపరిహారం అందించేవారమని నేడు ఒక్క రైతుబంధు పేరుతో రైతులకు వచ్చే అన్ని సబ్సిడీలను ప్రభుత్వం ఎత్తేసిందని కాంగ్రెస్ పార్టీ హయాంలో రైతు రాజులగా బ్రతికాడు కానీ నేడా ప్రభుత్వం హంగు ఆరాటాలు చేస్తూ రైతుల జీవితాల్లో వెలుగులు నింపామని కాగితాల్లో లెక్కలు చూపిస్తూ ప్రచారాలు చేస్తున్నారు తప్ప నిజంగా అట్టడుగు స్థాయి రైతులకు గానీ కౌలు రైతులకు కానీ ఈ ప్రభుత్వం వల్ల ఒరిగిందేమీ లేదని అన్నారు. తక్షణమే రైతులకు నష్టపరిహారం చెల్లించాలని అంతవరకు కాంగ్రెస్ పార్టీ రైతులకు అండగా ఉంటుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పెద్దిగారి శ్రీనివాస్, బుర్ర రాములు, మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ఒరుగంటి తిరుపతి, ఎంపిటిసి, చర్లపల్లి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు గజ్జెల రాజు, ఉచ్చిడి బాల్‌రెడ్డి, రాజు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును ప్రారంభించిన జడ్పిటిసి పూర్మాని మంజుల

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



తంగళపల్లి మండలం గోపాలరావుపల్లి గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని జడ్పీటీసీ పూర్మాని మంజుల లింగారెడ్డి, సర్పంచ్ కూతూరి పద్మ వెంకటరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటింటికి కంటి వెలుగు అనే కార్యక్రమాన్ని తీసుకువచ్చిన సీఎం కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ములిగే దుర్గ ప్రసాద్, ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, ప్యాక్స్ డైరెక్టర్ మిరాల భాస్కర్ యాదవ్, బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు మోర నిర్మల, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏసిరెడ్డి రాంరెడ్డి, మీరల శ్రీనివాస్ యాదవ్, కందుకూరి రామాగౌడ్, సద్ద రోజ తదితరులు పాల్గొన్నారు.




## పేపర్ లీకేజీ కేసును సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలి

మల్యాల, ప్రభాత వార్త:



రాష్ట్రవ్యాప్తంగా సంచలనం చేసిన టిఎస్పీఎస్సి ప్రశ్నాపత్రాల లీక్ వ్యవహారాన్ని సిట్ దర్యాప్తుపై తమకు నమ్మకం లేదని, ఈ కేసును సిట్టింగ్ జడ్జి లేదా సిబిఐ కి అప్పగించాలని సోమవారం మల్యాలలో జరిగిన విలేకరుల సమావేశంలో మల్యాల మండల కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. పేపర్ లీక్ వల్ల ఎందరో విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని, ఇందుకు పాల్పడిన వ్యక్తులపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించేందుకు సిబిఐ లేదా సిట్టింగ్ జడ్జీ ని నియమించి దర్యాప్తు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారంలో ఉన్న సిట్ వల్ల అసలు వ్యక్తులు బయటకు రావడం లేదని, లీకులకు ప్రధాన వ్యక్తుల సంబంధం పై విచారణ జరగాలన్నారు. అంతేకాకుండా అధికార పార్టీ బిఆర్ఎస్ కి చెందిన నాయకుల బంధువులకు మల్యాల మండలంలో పరీక్షలలో అర్హత సాధించారని, దీని వెనకాల ఉన్న వ్యక్తులపై పూర్తిస్థాయిలో ఆరా తీయాలని వారు డిమాండ్ చేశారు. మంత్రి కేటిఆర్ పిఏ తిరుపతి పై కూడా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి, మాజీ ఎంపిపి దారం ఆదిరెడ్డి, మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ చారి, నాయకులు గోవా రాజలింగం, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల తహశీల్దార్ కార్యాలయ ప్రజావాణి లో ఫిర్యాదులు

మల్యాల, ప్రభాత వార్త:



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని మండల కేంద్రాలలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలన్నా ఆదేశాల మేరకు మల్యాల మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ డిపార్ట్మెంట్ కు సంబంధించి ఒకటి, కొండగట్టు దిగువ స్టేజీ వద్ద ఆర్టీసీ బస్సు షెల్టర్ వినియోగంలోకి తీసుకురావాలని తహశీల్దార్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మల్యాల తహశీల్దార్ సుజాత, పంచాయతీ అధికారి వాసవి, విద్యుత్ ఇంజనీరింగ్, మిషన్ భగీరథ ఏఈలు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

### ఆకాష్ పబ్లిక్ స్కూల్‌లో ఫుడ్ ఫెస్టివల్ సంబురాలు

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని ఆకాష్ పబ్లిక్ ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో సోమవారం ఫుడ్ ఫెస్టివల్ సంబురాలను నిర్వహించారు. నిత్యం చదువులతో బిజీగా ఉండే విద్యార్థులు వంటకాల్లోను నెంబర్ వన్ అంటూ తమకు నచ్చిన తెలంగాణ వంటకాలను తల్లిదండ్రుల సహాయంతో తయారు చేయించి పాఠశాల ప్రాంగాణంలో ప్రదర్శించారు. 101 రకాల తెలంగాణ వంటకాలను ఈ ప్రదర్శనలో విద్యార్థులు ప్రదర్శించారు. ఇంట్లో చేసుకున్న వంటకాలకు బయట దొరికే తినుబండరాలకు మధ్య వ్యత్యాసాన్ని పాఠశాల కరస్పాండెంట్ వొడ్నాల స్వప్న వివరించారు. ప్రతి విద్యార్థి ఇంట్లో తల్లిదండ్రులు తయారు చేసిన వంటకాలను తినాలని సూచించారు. పౌష్టికాహారం తీసుకుంటేనే ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పొన్నాల మహేందర్, డైరెక్టర్లు ఎలిగేటి సంజీవ్ కుమార్, వొడ్నాల నవీన్, ఉపాధ్యాయులు మేఘన, ఆఫ్రీనా, కవిత, స్వప్న, రజిత, శైలజ, పలువురు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈటల జన్మదిన వేడుకలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలం రామకృష్ణాకాలనీలో ముదిరాజ్ సంఘం నాయకులు సోమవారం హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శివారులోని ఇటుక బట్టీల్లో పనిచేసే కార్మికులకు కూరగాయాలతో పాటుగా పండ్లు పంపిణీ చేశారు. తెలంగాణ ప్రజల ఆశీస్సులతో భవిష్యత్తులో ఉన్నత పదవిలోకి రావాలని భగవంతున్ని కోరుకుంటున్నట్లు ఈటల అభిమానులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు గంగు మల్లేశం, నాయకులు పందుగ రాజయ్య, గంగు భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

### వైభవంగా రామకృష్ణ కాలనీలో మల్లన్న పట్నాలు



తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండలం రామకృష్ణకాలనీలో మల్లన్న పట్నాల వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఒగ్గు కళాకారులు రాత్రి నుండి లష్కు పట్నంతో పాటు పలు కార్యక్రమాలు చేపట్టారు. ఆదివారం ఉదయం పసుపు బండారి, కుంకుమతో పెద్ద పట్నాన్ని అందంగా తీర్చిదిద్దారు. యాదవ కులస్థులు అందరూ ఇంటికో బోనంతో ఆలయానికి చేరుకుని నైవేద్యం సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అగ్నిగుండంలో నుంచి శివసత్తులు, భక్తులు దాటారు. సాయంత్రం శివసత్తుల పూనకాలతో కార్యక్రమం ముగిసింది. గ్రామస్తులు, కులస్తులు, భక్తులతో ఆలయం కిక్కిరిసి పోయింది. వార్డు సభ్యులు అంజన్ రావు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీసాల అంజయ్య, ఎంపిటిసి కిన్నెర సుజాత సారయ్య, ఆలయ కమిటీ చైర్మన్ పొలం అంజయ్య, సంఘం అధ్యక్షులు ఆవుల ఓదెలు, మనోజ్, వేణు, వేల్పుల మల్లయ్య యాదవ్, రమేష్, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పంటలు నష్టపోయిన రైతులను పరిహారం అందించాలి

రామడుగు ప్రభాతవార్త:



వడగండ్ల వాన మూలంగా పంటలు దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం పంటలు సర్వే చేసి వెంటనే తగిన నష్టపరిహారం చెల్లించాలని యువజన కాంగ్రెస్ పార్లమెంటరీ మాజీ అధ్యక్షులు నాగి శేఖర్ కోరారు. మండలంలో రెండు రోజులుగా కురిసిన వడగండ్ల వాన వల్ల పంటలు దెబ్బతిన్న పలువురు రైతుల మామిడి తోటలను వరి పంటలను సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి నాగశేఖర్ పరిశీలించారు. మండలంలోని వందలాది ఎకరాల్లో ఉన్న మామిడి తోటలు రాళ్ళ వానకు కాయలు రాలి భారి నష్టం జరిగిందని ఇలాంటి సమయంలో రైతులకు ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు. వెంటనే అధికారులు క్షేత్ర స్థాయిలో నష్టపోయిన మామిడి తోటలను, వరి పంటలను, కూరగాయల తోటలను పరిశీలించి వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన రైతులకు మద్దతుగా భారీ ఆందోళనలకు సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం మండలంలోని వ్యవసాయ అధికారులతో మాట్లాడి సత్వరమే వారికి న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తోట సత్యం, రాజేష్, ముదిరాజ్, మల్లేష్, రాగం రాజయ్య, రాగం వెంకటి, పెసరి కొమురయ్య, రాగం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంతో పాటు పలు గ్రామాలలో ఆదివారం రాత్రి కురిసిన అకాల వడగండ్ల వర్షానికి నష్టపోయిన రైతులకు రాష్ట్రప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం అధ్యక్షులు గుర్రం రవీందర్ రెడ్డి అన్నారు. ఆహర్నిశలు శ్రమించే అన్నదాత కు చేతికి అందవచ్చిన పంట చేజారడంతో వారు కన్నీటి పర్యంతం అవుతున్నారని ఆయన ఆవేదన చెందారు. మామిడి, మిర్చి, కరబుజ, వరి పంటలు తీవ్రంగా నష్టపోయాయని ప్రజా ప్రతినిధులు అధికారులు తక్షణమే స్పందించి ప్రభుత్వానికి పంట నష్టం సర్వే చేసి నివేదికను అందించాలని కోరారు. నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి 50 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గత 30 సంవత్సరాల కాలంలో పైగా ఇలాంటి వడగండ్ల వర్షాన్ని చూడలేదని అన్నారు. తక్షణమే నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరారు.

### మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన సెర్ప్ ఉద్యోగులు

చొప్పదండి ప్రభాతవార్త:



సెర్ప్ ఉద్యోగస్తులను పే స్కేల్ అమలు చేసినందుకు చొప్పదండి నియోజక వర్గ పరిధిలో గల ఆరు మండలాల సెర్ప్ ఉద్యోగస్తులు గంగాధర మండలం బూర్గుపల్లి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కెటిఆర్‌కు, ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్‌కు, చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు.

## పంట నష్టంపై అధికారుల సర్వే

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి మండలంలో ఆదివారం రాత్రి కురిసిన అకాల వడగండ్ల వర్షానికి నష్టపోయిన పంటలను వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. ఈ మేరకు వారు క్షేత్ర స్థాయిలో పర్యటించారు. వరి 2151 ఎకరాలు, మొక్కజొన్న 305 ఎకరాలు, కర్బూజా 80 ఎకరాలు, కూరగాయలు 50 ఎకరాలు, మామిడితోటలు 200 ఎకరాలు నష్టపోయాయని మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ తెలిపారు.

### ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

మంథని రూరల్ - ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న దేశరాజధాని ఢీల్లీలో రైతు సంఘం, వ్యవసాయకార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నా, ర్యాలీని విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గుండ్రేడి సుధాకర్‌రెడ్డి, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ కోరారు. సోమవారం మంథని పట్టణంలో వారు ఛలో ఢీల్లీ కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన అన్ని పంటలకు కనీస మద్దతుధర చట్టం తీసుకరావాలని నాలుగు లేబర్‌కోడ్లను రద్దుచేయాలని ఆదేవిధంగా ఉపాధిహామి పథకాన్ని మరింత బలోపేతం చేయాలని వారు పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వార ముంపునకు గురువుతున్న రైతులను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హమాలి సంఘాల కార్మికులు, రైతులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్తలతో ఎమ్మెల్యే సమావేశం



**రామడుగు ప్రభాతవార్త:** చొప్పదండి శాసన సభ్యులు సుంకే రవిశంకర్ మండల బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులతో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ నెల 27న షానగర్ గ్రామంలోని లక్ష్మి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు అహర్నిషలు కృషిచేయాలని సూచించారు. కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చిన కంటికి రెప్పలా కాపాడుకోవల్సిన బాధ్యత తనపై ఉందని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి, మాజీ ఎంపిపి మార్కొండ కిష్టారెడ్డి, ఎస్.సి., ఎస్.టి., అట్రాసిటి జిల్లా సభ్యులు తడగొండ నర్సింబాబు, మాజీ వైస్ చైర్మెన్ తడగొండ అజయ్, యూత్ మండల అధ్యక్షులు అరపెల్లి ప్రశాంత్, తదితరులు పాల్గోన్నారు.

# టిఎస్‌పిఎస్ అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

**టిఎస్‌పిఎస్ అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి**



**మంథని - ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడేవిధంగా టిఎస్‌పిఎస్ ద్వార నిర్వహించే ప్రధాన పోటీప రీక్షల పేపర్లను లీకులు చేస్తూ ఆడుకుంటుందని టిఎస్‌పిఎస్‌లో జరుగుతున్న అక్రమాలపై ప్రభుత్వం పారదర్శకంగా ఉండేవిధంగా సిట్టింగ్ జడ్జిద్వార విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ సోమవారం బిజెపి నాయకులు మంథనిలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్షలాదిమంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుకున్న టిఎస్‌పిఎస్ పేపర్ లీకేజీపైన వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని దీనికి బాధ్యులైన ఐటీ మంత్రి కెటిఆర్, విద్యాశాఖ మంత్రి సబితారెడ్డిని వెంటనే భర్తరప్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ సంఘటనకు నైతిక భాద్యత వహించి ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. గత 11 సంవత్సరాలుగా విద్యార్థులు ఎదురు చూస్తున్న ఉద్యోగాల నియామాకం కోసం లక్షలాదిరూపాయలను కోచింగ్ సెంటర్ల ద్వార ఖర్చుచేసి చదువుకున్న నిరుద్యోగుల కలలను నీరుగార్చారని వారు అన్నారు. నిరుద్యోగ యువకులు ఆత్మహత్యలు చేసుకోవద్దని బరిగిసి ప్రభుత్వంతో కొట్లాడుదామన్నారు. బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో చేపట్టిన నిరసన దీక్ష కార్యక్రమంలో బూత్ శక్తి కరన్ అభియాన్ మంథని నియోజకవర్గం ఇంచార్జీ చిలువేరి సతీష్, నాయకులు పోతరవేన క్రాంతికుమార్, రాపర్తి సంతోష్, భోగోజు శ్రీనివాస్, ఎడ్ల సదాశివ్, వీరబోయిన రాజేందర్, కంచు మల్లేశ్, చాంద్‌పాషా, తోట మధూకర్, శంకర్, లక్ష్మణ్, మౌనిక, సబ్బని సంతోష్, కాయితి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని సహకార బ్యాంకు, సోసైటీలో జరుగుతున్న అవినీతిపై ఫిర్యాదు



**మంథని - ప్రభాతవార్త**

మంథని పట్టణంలోని కెడిసిసి బ్యాంకు, సింగిల్‌విండో సోసైటీలో జరుగుతున్న లావాదేవీల్లో అనేక అవకతవకలు జరుగుతున్నాయని వీటిపైన తమకు పూర్తి సమాచారం కావాలని కోరుతూ సమాచార హక్కు చట్టం కింద మంథని బిజెపి నాయకులు పోతరవేక క్రాంతికుమార్; ఎడ్ల సదాశివ్‌లు సోమవారం ధరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు వారు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సహకార సంఘం అధికారిని కలిసి వారు తమ ఫిర్యాదు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులతో సంబంధం ఉన్న కెడిసిసి బ్యాంకు, సహకార సంఘం సోసైటీలో ఇటీవలి కాలంలో అనేక అవకతవకలు జరిగాయని వీటిపైన మరింత లోతుగా తాము సమాచారం సేకరించి రైతుల పక్షాన అండగా ఉండేవిధంగా కృషిచేస్తున్నామని జిల్లా అధికారి స్థాయి నుండి పూర్తిస్థాయిలో తమకు సమాచారం రానిపక్షంలో రాష్ట్రస్థాయి వరకు వెళ్లటానికి సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు.

# చందుర్తిలో ఈటల జన్మదిన వేడుకలు

**చందుర్తి, ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమకారులు, హుజూరాబాద్ శాసన సభ్యులు ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో సోమవారం బిజెపి పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెంటయ్య మాట్లాడుతూ ఈటల రాజేందర్ తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాటం చేశాడని రాజేందర్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు హనుమయ్యచారి, లోకోజీ సతీష్, సత్తయ్య, మోతె రాములు, శ్రీనివాసరెడ్డి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ కాశోల్ల పద్మ



**ముస్తాబాద్, ప్రభాతవార్త :** మండలంలోని తుర్కపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు వైద్య శిబిరాన్ని సర్పంచ్ కాశోల్ల పద్మ దుర్గా ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలు చేయించుకుని ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీటీసీ గుండం నర్సయ్య హాజరవగా అధికారులు ఎంపిడివో రమాదేవి, మండల వైద్యాధికారి బత్తుల గీతాంజలి, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# పరిహారం తెలిస్తేనే భూ సేకరణకు సహకరిస్తాం



**రామడుగు ప్రభాతవార్త:** జగిత్యాల కరీంనగర్ వరంగల్ జాతీయ రహదారి నిర్మాణంలో ప్రభుత్వం అందించే నష్టపరిహారం ఎంతో తెలిస్తేనే భూ సేకరణకు సహకరిస్తామని రైతులు పేర్కొన్నారు. మండలంలోని వెదిర గ్రామ శివారులో బైపాస్ రహదారి కోసం భూ సేకరణ చేయడానికి వచ్చిన రెవెన్యూ అధికారులను బాధిత రైతులు రెండోసారి సోమవారంఅడ్డుకున్నారు. ఈ సందర్భంగా రైతులు ఇష్టారాజ్యంగా కొలతలు పెడుతూ భూ సేకరణ చేస్తున్నారని తమకు పరిహారం ఎంత ఇస్తారో చెప్పకుండానే భూ సేకరణచేయడం జరుగుతుందని తమకు సరైన పరిహారం అందజేస్తామని హామీ ఇస్తేనే సర్వే చేయడానికి ఒప్పుకుంటామని అధికారులకు విన్నవించారు. దీంతో సమస్యను రెవెన్యూ అధికారులు తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లగా సంఘటన స్థలానికి రామడుగు తహసీల్దార్ రాజ్‌కుమార్ చేరుకుని రైతుల సమస్యనుతెలుసుకున్నారు. రైతులు తెలియజేసిన సమస్యను జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని సర్వేకు సహకరించాలని కోరారు. రైతులకు సరైన న్యాయం జరిగేలా తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలపడంతో రైతులు సర్వేకు సహకరించారు.

# ప్రభుత్వ పశు వైద్యశాలను తనికి చేసిన జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్



**రామడుగు ప్రభాతవార్త:** మండలంలోని వెదిర ప్రభుత్వ పశు వైద్యశాలను సోమవారం కరీంనగర్ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ డా. వైజయరాములు తనికి చేశారు. ఈసందర్భంగా వైద్య శాలలో పశువులకు అందజేస్తున్న సేవాకార్యక్రమాలను రికార్డులను పరిశీలించారు. సిబ్బంది రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పశువులకు వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ పశు వైద్యశాల సూపరింటెండెంట్లు ప్రభాకర్ రెడ్డి,జగన్, వెదిర పశు వైద్య అధికారి మనోహర్, రామడుగు పశు వైద్యాధికారి అనిల్‌రెడ్డి, గోపాల్‌రావుపేట వైద్య అధికారి గిరిధర్‌రావు, రఘునాథ్‌రావు, చంద్రయ్యతోపాటుగా సిబ్బంది పాల్గొన్నారు.

# పంట పోలాల పరిశీలన



**రామడుగు ప్రభాతవార్త:** మండలంలోని ఆదివారం కురిసిన అకాల వర్షాల మూలంగా రైతుల పంట పోలాలకు తీవ్ర నష్టం వాటిల్లడంతో సోమవారం పలు గ్రామాల్లో వ్యవసాయశాఖ అధికారులు పంట నష్టం వివరాలను ప్రాథమికంగా అంచన వేశారు. పరిశీలనలో భాగంగా వరిపంట 7769 ఎకరాలు మొక్కజొన్న 190 ఎకరాల్లో నష్టం వాటిల్లినట్లు గుర్తించారు. పంటల నష్టంపై ఉన్నత స్థాయి అధికారులకు తాము వెంటనే నివేదిక రూపోందించి పంపిస్తామని విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ విస్తరణ అధికారులు రాజేష్, సంపత్, రమేష్, తదితరులు పాల్గోన్నారు.

# కేశోరాం కార్మిక సంఘం ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం

**- సూర సమ్మయ్య ప్యానల్‌పై గెలిచిన బయ్యపు మనోహర్ రెడ్డి ప్యానెల్**



**పాలకుర్తి, ప్రభాతవార్త.** కేశోరాం సిమెంట్ కంపెనీ గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించింది. తన సమీప ప్రత్యర్థి, కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు, కాంగ్రెస్ అభ్యర్థి అయిన సూర సమ్మయ్య ప్యానల్‌పై బయ్యపు మనోహర్ రెడ్డి ప్యానల్ విజయం సాధించింది. సోమవారం ఉత్కంఠ భరితంగా సాగిన ఎన్నికల్లో బయ్యపు మనోహర్ రెడ్డి అధ్యక్షునిగా, దాడి మహేష్ ప్రధాన కార్యదర్శిగా గెలుపొందారు. 12 ఓట్ల తేడాతో బయ్యపు మనోహర్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి అయిన సూర సమ్మయ్యపై విజయం సాధించారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా దాడి మహేష్ తన సమీప ప్రత్యర్థి రమేష్ మౌర్యపై విజయం సాధించారు. 40ఓట్ల తేడాతో దాడి మహేష్ ప్రధాన కార్యదర్శిగా గెలుపొందారు. ఈ ఎన్నికల్లో బయ్యపు మనోహర్ రెడ్డికి 97 ఓట్లు, సూర సమ్మయ్యకు 85 ఓట్లు, మరో బిఆర్ఎస్ అభ్యర్థి ఇంజపురి నవీన్‌కు 78 ఓట్లు వచ్చాయి. 12 ఓట్ల తేడాతో బయ్యపు మనోహర్ రెడ్డి సూర సమ్మయ్యపై విజయం సాధించారు. అలాగే ప్రధాన కార్యదర్శి ఎన్నికలకు సంబంధించి దాడి మహేష్‌కు 117 ఓట్లు, రమేష్ ప్రసాద్ మౌర్యకు 77, రాజశ్రీ సత్తయ్యకు 64 ఓట్లు వచ్చాయి. మొత్తం 263 ఓట్లకు గాను 8 ఓట్లు చెల్లకుండా పోయాయి. ఉదయం 5.30గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 3గంటలకు ముగిసింది. ఉత్కంఠభరితంగా పోలింగ్ సాగింది. బయ్యపు మనోహర్ రెడ్డి గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షునిగా రెండవ సారి గెలుపొందారు. దాడి మహేష్ మొదటి సారిగా ప్రధాన కార్య దర్శిగా గెలిచారు. మొత్తం 263 మంది కార్మికులకు ప్రతినిధులు బయ్యపు మనోహర్ రెడ్డి, దాడి మహేష్ రెండు సంవత్సరాల పాటు వ్యవహరించనున్నారు.

**తన గెలుపు కార్మికులకు అంకితం : బయ్యపు మనోహర్ రెడ్డి**

కేశోరాం సిమెంట్ కంపెనీ గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో తమను గెలిపించినందుకు బయ్యపు మనోహర్ రెడ్డి, దాడి మహేష్ కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ గెలుపు కార్మికుల విజయంగా పేర్కొన్నారు. తమ గెలుపును కార్మికులకు అంకితం ఇస్తున్నట్లు వారు ఎన్నికల ఫలితాల అనంతరం పేర్కొన్నారు. కార్మికులు తమపై నమ్మకంతో రెండసారి గెలిపించి నందుకు ఆయన కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. కార్మికుల నమ్మకాన్ని కాపాడుతానని బయ్యపు మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తమపై కొంత మంది తప్పుడు ఆరోపణలు చేసినప్పటికీ కార్మికులు తమను గెలిపించడం పట్ల ఆయన వారికి ధన్యవాదాలు తెలిపారు. రానున్న కాలంలో రెట్టింపు ఉత్సాహంతో తాము పని చేస్తామని, కార్మికులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటామని అన్నారు. అనంతరం ఆయన తన అనుచరులు, కార్మికులతో కలిసి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పెద్దపల్లి ఎసిపి ఎడ్ల మహేష్ నేతృత్వంలో పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు. ఎక్కడా కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా తాము ఉదయం 5.30గంటల నుంచే కంపెనీ పరిసరాలను తమ ఆధీనంలోకి తీసుకొని భద్రతా చర్యలను పటిష్టం చేశారు. పెద్దపల్లి సిఐ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో పొట్యపల్లి ఎస్ఐ అర్కుటి మహేందర్ పెద్దపల్లి సర్కిల్‌లోని పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

# విద్యార్థి దశ నుంచే సామాజిక స్పృహ

**వారంరోజులు పాటు జాతీయ సేవా పథకం-ఉద్యాన పాలిటెక్నిక్ వైస్ ప్రిన్స్‌పాల్**

**రామగిరి, మార్చి20, ప్రభాతవార్త**




విద్యాను ఆర్జించే వయసులోనే యువతీ యువకులు సేవాభావం, దేశభక్తి, సామాజిక స్పృహను కలిగించేందుకు జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ప్రారంభమైందని ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల వైస్ ప్రిన్స్‌పాల్ డాక్టర్ బచ్చా నవీన్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో లోంకకేసారం గ్రామంలో జాతీయ సేవా పథకంలో భాగంగా ప్రత్యేక శిబిరంను నిర్వహిచారు. ముందుగా గ్రామాన్ని విద్యార్థులతో కలిసి సందర్శించి ప్రజలతో కలిసి రామలయం, గ్రామ పంచాయితీ కార్యలయం, అంగన్‌వాడీకేంద్రం, ఇరువైపుల రోడ్లపై స్వచ్ఛ భారత్ కార్యక్రమంను నిర్వహించారు. అనంతరం గ్రామంలో స్వచ్ఛత నినాదాలతో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్స్‌పాల్ డాక్టర్ బచ్చా నవీన్‌కుమార్ మాటాడుతూ నిరుపేదల కష్టసుఖాలలో పాలు పంచుకుంటూ, సమాజ సేవా చేసే లక్ష్యంతో జాతిపిత మహాత్మా గాంధీ శతజయంతి సందర్భంగా 1969లో జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ కార్యక్రమంను దేశవ్యాప్తంగా మొదలు పెట్టారని అన్నారు. అందులో భాగంగానే అప్పటి నుంచి విద్యాను ఆర్జించే విద్యార్థి వయసులోని యువతీ యువకుల్లో సేవాభావం, దేశభక్తి, సామాజిక స్పృహ పెంపొందేలా ఈకార్యక్రమంకు కొనసాగుతుందన్నారు. అదే విధంగా జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ మాతో ఆరురోజుల పాటు వివిధ గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ కార్యర్శి అమల, ఉప సర్పంచ్ ఓదేలు, కళాశాల సినియర్ అసిస్టెంట్ కె.వంశీకృష్ణ, అధ్యాపక బృందం డాక్టర్ జి.చంద్రశేఖర్, డి.శృతి, కళాశాల సిబ్బంది రవీందర్, రమేష్, విద్యార్థులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మిషన్ అంత్యోదయపై సమావేశం

**రామగిరి, మార్చి20, ప్రభాతవార్త**




మండలంలోని కల్వచర్ల గ్రామ పంచాయితీ కార్యలయం ఆవరణలో మిషన్ అంత్యోదయపై సమావేశం సర్పంచ్ గంట పద్మ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ముందుగా మిషన్ అంత్యోదయ కార్యక్రమంపై అవగాహనను కల్పించారు. అనంతరం అంత్యోదయ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని జనభా ఎంత, జనాభాకు తగ్గట్టుగా మౌళిక సదుపాయాల తదితర కల్పనపై చర్చించారు. సలహాలు సూచనలు తీసుకున్నారు. ఈకార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సతా శ్రీనివాస్, ఉపసర్పంచ్ వేము కనుకయ్య, వార్డు సభ్యులు బొల్లవరం భాస్కర్ రావు, భాగ్యలక్ష్మి, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశ వర్కర్లు, తదితరులున్నారు.

## సీసీ రోడ్డు పనుల ప్రారంభం



**రామగిరి, మార్చి20, ప్రభాతవార్త**

మండలంలోని రత్నాపూర్ గ్రామంలోని ఏడో వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ పల్లె ప్రతిమ సోమవారం ప్రారంభించారు. వివరాల్లోకి వెళ్ళితే రత్నాపూర్ గ్రామంలోని ఏడో వార్డులో సీసీ రోడ్డు నిర్మాణంకు ఈజీఎస్ నుంచి రూ.3లక్షలు మంజూరు అవ్వండతో ఈ పనులను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ సత్యారెడ్డి, కో అప్షన్ సభ్యులు వేగొలపు మల్లయ్య, వార్డు సభ్యులు రవి, సురేష్, తదితరులున్నారు.

## కంటివెలుగు శిబిరంను ప్రజలందరూ వినియోగించుకోవాలి-ఎంపిపి

**రామగిరి, మార్చి20, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలను ఆయా గ్రామాల్లోని ప్రజలందరూ వినియోగించుకోవాలని ఎంపిపి ఆరెళ్లి దేవక్క అన్నారు. సోమవారం మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో కంటి వెలు కార్యక్రమంను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ కంటి వెలుగు శిబిరంను సద్వినియోగం చేసుకొని కంటి పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీఓ, గ్రామ ప్రత్యేక అధికారి కాటం భాస్కర్, డాక్టర్ విజయ్, గ్రామంలోని వివిధ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులున్నారు.

## సుందిల్ల గ్రామంలో రెండు మోడల్ స్కూల్స్ ప్రారంభం

**రామగిరి, మార్చి20, ప్రభాతవార్త**



మండలంలోని సుందిల్ల గ్రామంలో సోమవారం రెండు మోడల్ స్కూల్స్‌ను సర్పంచ్ దాసరి లక్ష్మి ప్రారంభించారు. వివరాల్లోకి వెళ్ళితే గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అదే విధంగా నరసింహులపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మనఊరు మనబడి పథకంలో ఎంపిక చేసి వివిధ మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. ఈక్రమంలో మౌళిక సదుపాయాలతో పూర్తియిన రెండు పాఠశాలలను సర్పంచ్ దాసరి లక్ష్మీ, ఏఎంసీ చైర్మెన్ దాసరి రాజలింగులు ప్రారంభించి గ్రామంలోని విద్యార్థులందరూ వినియోగించుకొని బంగారు భవిష్యత్తును చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి సరిత, ఎస్ఎంసీ చైర్మెన్ ఎరుకల సుమలత, పాఠశాల ఉపాధ్యాయులు రఘు, సునీతదేవి, తదితరులున్నారు.

## రైతులను ఆదుకుంటాం

**- అన్నదాతలు అధైర్యపడోద్దు**

**గంగాధర ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మంగళపల్లి గ్రామంలో వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలను ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పంట చేతికి వచ్చే సమయంలో వడగండ్ల వర్షం పడి అన్నదాతలను అతలాకుతలం చేసిందని అన్నారు. ఏ ఒక్క రైతులను వదలకుండా పంట నష్టాన్ని నివేదిక చేసి తయారు చేసి ప్రభుత్వానికి అందజేయాలని అధికారులకు సూచించారు. అన్నదాతలకు ప్రభుత్వం అండగా ఉంటుందని అధైర్య పడోద్దని భరోసా ఇచ్చారు.

# అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే

*ఎలిగేడు,ప్రభాతవార్త :*

సోమవారం రోజున అకాల వడగాళ్ల వర్షంతోని పెద్దపల్లి నియోజకవర్గంలో అన్ని మండలాల్లో ఇండ్లు,పంటలు ధ్వంసం కావడం జరిగింది. ఎలిగేడు మండలం లోని సుల్తాన్‌పూర్,లాలపల్లి గ్రామాల్లో సుల్తానాబాద్ పట్టణంలోని మార్కెండేయకాలనీ,పూసల శాస్త్రినగర్ ఈ రెండు వార్డుల్లో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా విజయరమణరావు మాట్లాడుతూ



ఆదివారం రాళ్ల వర్షానికి వ్యవసాయ పంటలు వరి మొక్కజొన్న,మిర్చి పంటలు,కూరగాయల మరియు ఇండ్లరేకులు పగిలిపోవడంతో వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై,స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పై ఉంది అని ఈ సందర్భంగా గుర్తుచేశారు. స్థానిక ఎంఆర్ఓ,జాయింట్ కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడటం జరిగింది. ఎక్కడ అయితే నష్టం జరిగిందో నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే ఇంటికి 20,000 రూపాయలను నష్టపరిహారం ఇచ్చి వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని,ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని డిమాండ్ చేస్తున్నాము. నష్టపోయిన రైతులకు ఎకరానికి 30,000 వేల రూపాయాలు నష్టపరిహారాన్ని అందించాలని ఈ స్థానిక ఎమ్మెల్యేను డిమాండ్ చేశారు. గత 9 సంవత్సరాల నుండి ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం,స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అధికారంలో రైతులకు ఎన్ని సార్లు పంటల నష్ట పరిహారం ఇప్పంచరో రైతులకు చెప్పాలి అని,గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల రైతులకు నీలం తూఫాన్,ఫైలాన్ తుఫాన్ కింద రైతులకు నష్టపరిహారం ఇప్పించడం జరిగింది. నువ్వు ఎమ్మెల్యే గా గెలిచి ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప,రైతులకు చేసింది ఏమిలేదు అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మీరు 9 ఏళ్లగా అధికారంలో ఉండి ఒక్కరికి కూడా డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చిన పాపాన పోలేదు. అలాగే కాంగ్రెస్ హయంలో మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు రావడం జరిగింది. ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం 2018 లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి ఓట్లు వేపించుకోవడం జరిగింది.అధికారంలోకి వచ్చాకా ఆ డబుల్ బెడ్రూమ్ ఊసే లేకుండా మోసం చేయడం జరిగింది అని,ఒక్కరికి కూడా ఇండ్లు ఇవ్వలేదు. గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. వర్షం వస్తే ఆ గుడిసెలు అన్ని కొట్టుకుపోవడం జరుగుతుంది. అధికారులు ధ్వంసం అయిన ఇండ్ల ప్రదేశాలను పర్యవేక్షించాలని కోరుతున్నాము అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇండ్లు కాలిపోయిన,ధ్వంసం అయిన వెంటనే ఇందిరా ఆవజ్ యోజన కింద 15 రోజులల్లో ఇండ్లు మంజూరు చేసి నిర్మాణాం చెప్పటెది,ఈ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చే స్థితిలో లేదని స్థానిక ఎమ్మెల్యే ఇండ్లు నష్టపోయిన కుటుంబాలను వచ్చి చూడలేని పరిస్థితుల్లో ఉన్నారు అని అన్నారు. నువ్వు ఎమ్మెల్యేగా గెలిచి,రైతులకు నష్టపరిహారం ఇచ్చిన పాపన పోలేదు అని,ప్రజల సమస్యలను పట్టించుకోని ఈ ఎమ్మెల్యే ఉండి నియోజకవర్గంకు,ప్రజలకు ఏం లాభం అని అన్నారు. ఈ ఎమ్మెల్యేకు ఇసుక,మట్టి అమ్ముకునుడు మాత్రమే తెలుసు అని,నియోజకవర్గంలో ప్రజల కష్టాలు తెలుసుకోవాలనే సోయి లేకుండా ఉండటం సిగ్గుచేటు అని ఈ ఎమ్మెల్యే తక్షణమే,ప్రభుత్వం నుండి నష్టపోయిన వారికి నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని, లేని పక్షాన కాంగ్రెస్ పార్టీ తరుపున పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంతటి అన్నయ్యగౌడ్,మినుపాల ప్రకాష్‌రావు,దన్నాయక్ దామోదర్‌రావు,సాయిరి మహేందర్,చింతల సునీతరాజు,ఆర్షణపల్లి వెంకటేశ్వర్‌రావు, సింగిరెడ్డి ఎల్లవ్వా,రాజేశ్వర్‌రెడ్డి,ఎండి రఫీక్,దున్నపోతుల రాజయ్య,దుగ్యాల సంతోష్‌రావు,చిగుర్ల క్రాంతి,కుమార్,కిషోర్,ఎండి మోబిన్,అసిఫ్,ం వీందర్,విజయ్,జగ్గయ్య,మల్లారెడ్డి,తదితరలు పాల్గొన్నారు.

# ఓసీల కార్పొరేషన్లు తక్షణమే ఏర్పాటు చేయాలి

## ఓసీ జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామరావు

*మానకొండూర్, ప్రభాతవార్త :*

బీఆర్ఎస్ పార్టీ 2018 అసెంబ్లీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు, హుజురాబాద్ ఉప ఎన్నికల సమయంలో వాగ్దానాల కనుగుణంగా రెడ్డి, వైశ్య కులాల్లోని పేదల సంక్షేమం కోసం, ఇతర ఓసీ సామాజిక వర్గాల పేదల అభ్యున్నతి కొరకు పత్ర్యేక కార్పొరేషన్లను తక్షణమే ఏర్పాటు చేయాలని ఓసీ సామాజిక సంఘాల



సమాఖ్య జాతీయ అధ్యక్షుడు, రైతు నాయకుడు పోలాడి రామారావు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రాసిన లేఖ వివరాలను సోమవారం మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని రెడ్డి, వైశ్య కులాలతో పాటు ఇతర ఓసీ సామాజిక వర్గాల పేదల అభ్యున్నతి కోసం ప్రత్యేక కార్పోరేషన్లు ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలను బీఆర్ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ నేటివరకు నెరవేర్చలేదని మరో 8నెలల్లో రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు రానున్నాయని పేర్కొన్నారు. ఇచ్చిన హామీల మేరకు ఓసీ నిరుపేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి వద్ద ఉన్న ప్రత్యేక నిధులతో ఓసీల కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఓసీల్లోని ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు విదేశాల్లో చదువుల నిమిత్తం 25లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు గురుకులాలు ఏర్పాటు చేయాలని, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అన్ని విభాగాల్లో అమలు చేయాలన్నారు. నిరుద్యోగులకు రూ.3016భృతి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ను ప్రక్షాళన చేసి పారదర్శకంగా ఎలాంటి లోపాలు లేకుండా ప్రకటించిన ఉద్యోగాల నియామకాలను వెంటనే భర్తీకి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతాంగాన్ని ఆదుకునేందుకు వీలుగా, రైతులకు కల్పిస్తున్న 5లక్షల రూపాయల రైతు భీమా వయోపరమితిని 59సంవత్సరాల నుండి 69సంవత్సరాలకు పెంచాలని, 50సంవత్సరాలు నిండిన అన్ని వర్గాల రైతులకు నెలకు 5వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, సన్న, చిన్నకారు రైతుల వ్యవసాయాన్ని ఉపాధిహామీ పథకంతో అనుసంధానం చేయాలని, పంటల భీమా పథకాన్ని గ్రామాన్ని యూనిట్‌గా పరిగణించి అమలు చేయాలన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని పోలాడి రామారావు కోరారు.

# కార్యకర్తలను బీఆర్ఎస్ పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుంది

*మానకొండూర్, ప్రభాతవార్త :*

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఏఆపద వచ్చిన అండగా ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటున్నామని రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా ఇంచార్జ ఎమ్మెల్సీ సారయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ఎమ్మెల్సీ సారయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గడప గడపకు అందిస్తున్న సంక్షేమ పథకాలే ఇందుకు నిలువెత్తు నిదర్శనమన్నారు. బీఆర్ఎస్ పార్టీ కన్నతల్లి లాంటిదని, కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు ఖచ్చితంగా సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలవైపు తీసుకెళ్లడానికి విస్తృతమైన ప్రచారం నిర్వహించాలని దేశంలో ఎక్కడాలేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుందని స్పష్టం చేశారు. ప్రాణాలను సైతం పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఒక గుణాత్మక మార్పుకోసం జాతీయ రాజకీయాల్లోకి వెళ్లడం జరిగిందన్నారు. ఏప్రిల్ 20వ తేదీ వరకు మానకొండూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలను విజయవంతం చేసి పార్టీ పటిష్ఠతకు పాటుపడాలని కోరారు. బీజేపీ,కాంగ్రేస్ పార్టీలను ప్రజలు ఎవరు పట్టించుకోవడం లేదని, రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిపక్ష నాయకులు ఆరోపణలు చేయడం పనిగా పెట్టుకున్నారని అన్నారు. ఇటీవల జరిగిన పరిణామాలకు మంత్రి కేటీఆర్ స్పందించి యువతకు అండగా నిలుస్తామని హామీ ఇవ్వడం ఆయన గొప్పతనానికి నిదర్శనం అన్నారు. గ్రూప్-1 పేపర్ లీకేజ్ సంబంధం ఉన్న



ఏఒక్కరిని ప్రభుత్వం వదలదని కఠినంగా శిక్షిస్తుందని తెలిపారు. మంత్రి కేటీఆర్‌పై ప్రతిపక్ష నాయకులు విమర్శించేముందు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. బీజేపీ, కాంగ్రేస్ ఎన్ని కుట్రలు జిమ్మిక్కులు చేసిన రాష్ట్ర ప్రజల నుండి ముఖ్యమంత్రి కేసీఆర్ వారి కుటుంబాన్ని వేరు చేయలేరన్నారు. రాష్ట్రంలోని నాలుగున్నర కోట్ల ప్రజల కుటుంబాలకు కేసీఆర్ కుటుంబం ఉధ్యమ కుటుంబం అన్నారు. నిరుద్యోగులను రెచ్చగొట్టె విధంగా ప్రతిపక్ష నాయకులు మాట్లాడడం సరైంది కాదని ఆరోపించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు గూడెల్లి తిరుపతి, జడ్పీటీసీలు తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, గన్నేరువరం మండల అధ్యక్షుడు గంప వెంకన్న, రావుల రమేష్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సంగుపట్ల మల్లేశం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు లింగాల లక్ష్మణ్, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, దండబోయిన శేఖర్, కొట్టె రఘు, గుప్తా, ఈల శేఖర్‌బాబు, నాయకులు పాల్గొన్నారు.

# గుడుంబా తయారీ స్థావరాలపై ఎక్సైజ్ పోలీసుల మెరుపు దాడులు

## - 8 లీటర్ల నాటు సారా స్వాధీనం - వంద లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

**- మంథని ఎక్సైజ్ సిఐ గురవయ్య**

*ముత్తారం, ప్రభాతవార్త.*



ముత్తారం మండలం ఖమ్మంపల్లి పంచాయతీ పరిధి జిల్లల్లపల్లి గ్రామంలో నాటుసారాయిని తయారు చేస్తున్న వారి ఇండ్లపై సోమవారం ఎక్సైజ్ సిఐ గురువయ్య ఆదేశాల మేరకు ఎస్ఐ సాయిరాం ఆధ్వర్యంలో ఎక్సైజ్ పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. జిల్లల్లపల్లి గ్రామంలో నాటుసారా తయారు చేస్తున్నారనే పక్కా సమాచారం మేరకు గ్రామానికి చెందిన చిగురు అశోక్, చిగురు రాకేష్‌ల ఇండ్లలో సోదాలు నిర్వహించగా, 8 లీటర్ల నాటు సారాయి, వంద లీటర్ల బెల్లం పానకం స్వాధీనం చేసుకొని ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ ఎస్ఐ సాయిరాం తెలిపారు. వారిపై చట్టరిత్యా కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. నాటుసారాయి తయారు చేసిన, గుడుంబా విక్రయించిన వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మెరుపు దాడుల్లో సిబ్బంది మహేందర్, రాజ్‌కుమార్, నిరంజన్ తదితరులున్నారు.

# ప్రతి ఇంటికి ఇంకుడు గుంతతో ఇంటిల్లి పాది ఆరోగ్యం

## జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ ఇంకుడు గుంతలపై జెడ్పి సీఈవో రామానుజచార్యులు,డిఆర్‌డివో లక్ష్మినారాయణ,డిపివో నరేష్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటిల్లి పాది ఆరోగ్యానికి ఇంకుడు గుంతల నిర్మాణం తప్పనిసరి అయినందున తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు దూరదృష్టితో చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో మిగిలిన ఇంకుడు గుంతలు (సోక్ పిట్స్) నిర్మాణం ప్రజాహితమైనందున ఇట్టి ఇంకుడు గుంతలను ప్రతి ఇంటికి తప్పనిసరిగా మంజూరు తీసుకోవాలని డిఆర్‌డివోను ఆదేశించారు.జిల్లాలోని అన్ని గ్రామాల్లో మురుగునీరు రోడ్డుపై నిలువడంతో దోమలు వృద్ధి చెంది మలేరియా,డెంగ్యూ,తదితర వ్యాధుల బారిన పడుతున్నారు.ప్రజలకు అవగాహన కల్పించి ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.జగిత్యాల జిల్లాలోని అన్ని గ్రామాల వారిగా ప్రణాళికలు రూపొందించిన ఆరోగ్య తెలంగాణే ధ్యేయంగా సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో పరిశుభ్రతలో రాష్ట్రంలోనే జగిత్యాల జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని అధికారులను జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ ఆదేశించారు.

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి..

## -మామిడిపలిల్లో కంటి వెలుగును ప్రారంభం

## -జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ

కోనరావుపేట,ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ అన్నారు.సోమవారం కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో కంటి వెలుగు పరీక్ష శిబిరం ఆమె ప్రారంభించి,మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రతి ఇంటిలో కంటి జబ్బులు లేకుండా చూసేందుకు కంటి వెలుగును ప్రవేశపెట్టారని అన్నారు. ఉచితంగా పరీక్షలు చేసి, అసరమైనా కళ్ల అద్దాలు అందజేయడంతో పాటు, ఆపరేషన్ అవసరమున్న వారికి సైతం ప్రభుత్వం చేయించడం జరుగుతుందన్నారు. పూర్తి స్థాయిలో స్థానికులు కంటి వెలుగును సద్వినియోగం చేసుకునేలా, వారికి అవగహన కల్పించేలా వైద్య సిబ్బంది అవగహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్



కొక్కుల భారత, ఉపసర్పంచ్ రాంరెడ్డి, ఎంపీటీసీ ప్రభాకర్‌రావు, ఎంపీడీవో రామకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు రాఘవరెడ్డి, కొక్కుల నర్సయ్య, వైద్య సిబ్బంది ఉన్నారు.

## వాగేశ్వరి లో కెరీర్ కౌన్సిలింగ్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

స్థానిక వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ ఫైనలియర్ విద్యార్థులకు సోమవారం కెరీర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. 42 ఎస్టియూ వెబ్ సీఈవో కె. రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వాగేశ్వరి కళాశాల జనరల్ సెక్రటరీ డాక్టర్ జి. శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన్నారు. అలాగే ఇలాంటి కార్యక్రమ విద్యార్థులు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్‌పిఎఫ్ టెక్నాలజీస్ ప్రై.లీ. బెంగళూరు వాగేశ్వరి మంత్ర కళాశాల ఎంవోయూ కుదుర్చుకోవడం జరిగింది. ఈ ఎంవోయూ ద్వారా విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు, సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల జాయింట్ సెక్రటరీ డాక్టర్ డి. శ్రీనిరెడ్డి, డైరెక్టర్లు నేహ, ప్రకాష్ రెడ్డి, విశ్వనాథ్, వినోద్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్, వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అధికార యాంత్రంగం క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులను ఆదుకోవాలి

## - మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ గౌడ్

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి మండలంలో ఆదివారం రాత్రి కురిసిన ఆకాల వడగండ్ల వర్షానికి రైతులు తీవ్రంగా నష్టపోయారని అదికార యంత్రంగం ప్రజా ప్రతినిధులు క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతులను ఆదుకోవాలని మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని వెదురుగట్ట గ్రామంలో దెబ్బతిన్న మొక్కజోన్న, వరి పంట, మామిడితోటలను వారు సందర్శించి మాట్లాడారు. కరీంనగర్ జిల్లాలో 14వేల ఎకరాల నష్టం జరిగిందని, అదికారులు సూచన ప్రాయంగా తెలిపారని క్షేత్రస్థాయిలో సర్వే చేస్తే ఇంకా ఎక్కువగానే ఉంటుందని అన్నారు. ఎమ్మెల్యేతోపాటు ప్రజా ప్రతినిధులు అందరూ క్షేత్రస్థాయిలో తిరుగుతూ రైతులకు భరోసా ఇవ్వల్సింది పోయి లిక్కర్ రాణికి మద్దతుగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. జిల్లాకు చెందిన మంత్రి అధికారులను అప్రమత్తం చేసి నష్టపరిహారం అంచనాలను ప్రభుత్వానికి అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వడగండ్ల వర్షాలకు తెలంగాణ రాష్ట్రం అతలకుతలం అవుతున్న పరిస్థితులల్లో రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉంటే కనీసం ఎంపి బండి సంజయ్ జాతీయ విపత్తుగా ప్రకటించి న్యాయం చేయాల్సింది పోయి పిచ్చి పిచ్చి ప్రేరపణాలు చేస్తూ తెలంగాణ ప్రజానికాన్ని గందరగోళ వాతవారణంలోకి నెట్టివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ శాఖ అద్యక్షులు ముద్దం తిరుపతిగౌడ్, తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ఎస్‌సి డిపార్టుమెంటు రాష్ట్ర కన్వీనర్ ఎన్న రాజమల్లయ్య, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ పురం రాజేశం, జిల్లా మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు కర్ర సత్యప్రసన్నరెడ్డి, మాజీ ఎంపిటిసి రంగన్న, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు బీంరెడ్డి మహేశ్వర్ రెడ్డి, నాయకులు గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, మావురం రాములు, కొత్తూరి



మహేష్, జక్కుల అనిల్‌కుమార్, గోల్లే సంపత్, కునమల్ల రాజశేఖర్, ఈర్ల స్వామి, సంబోజి సునిల్, నెల్లి సంతోష్, మామిడి శ్రావణ్, ఈర్ల కుమార్, సత్తు శ్రీనివాస్, చిలుక సంజీవ్, నిజానపురం చందు, పెద్ది రాజేందర్, పెద్ది శ్రీనివాస్, బత్తిని తిరుపతి గౌడ్, బండారి వినోద్‌కుమార్, జక్కుల జనార్దన్,తదితరులు పాల్గోన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్త పార్టీకి వెన్నెముక

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని ఇప్పలపల్లి గ్రామ శివారులో ఉన్న రెడ్డ ఫంక్షన్ హాల్‌లో సోమవారం బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజకొమురయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలు వెన్నెముక్కలాంటివారు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి కార్యకర్త ప్రజలల్లోకి తీసుకెళ్లాలని,దేశంలో లేని పథకాలు రాష్ట్రంలో అమలుచేస్తున్న కేసీఆర్ ప్రభుత్వం అని అన్నారు. బిజెపి,కాంగ్రెస్,పార్టీలపై విమర్శలు గురిపించారు. అలాగే బిఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాల గురించి కొనియాడారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మొదటిసారి గెలిచినప్పుడు 1000 పెన్షన్,రెండవసారి గెలిచినప్పుడు 2000 పెన్షన్,మూడవసారి గెలిపిస్తే తప్పనిసరిగా కేసీఆర్ 3000 పెన్షన్ కూడా ఇస్తారని ఎమ్మెల్యే దాసరి సంచల ప్రకటన చేశారు. ప్రతి కార్యకర్తకు దిశ నిర్ధేశం చేశారు. ప్రతిపక్ష నాయకులు కాలవ నీళ్లపై రాజకీయం చేస్తున్నారు తప్ప తెచ్చేవారు కాదని,వరుసగా మూడు వారాలుగా ఎస్సీరెస్పీ నీళ్ల అందిస్తున్న ప్రభుత్వమే బిఆర్ఎస్ ప్రభుత్వం అని కొనియాడారు. ఈ డి,సీబిఐ మోడీ జేబు సంస్థలు అని విమర్శించారు. కవి తపై పంపిన



సామాన్లు మొడి సామాన్లు కాదు అవి మోడీ సామాన్లు అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు టిఎస్ఈ ఎంఐ డిసి చైర్మన్ జిల్లా ఇన్చార్జ్ ఎర్రోళ్ల శ్రీనివాస్ టిఎస్ మాజీ చైర్మన్ తిరుమల రాకేష్,మండల అధ్యక్షుడు ఎంపీపీ నూనెటి సంపత్‌యాదవ్,జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,వైస్ ఎంపీపీ జూకంటి అనిల్ శిరీష,కేడీసీ చైర్మన్లు పురుషోత్తం చదువు రామచంద్రరెడ్డి,కో ఆప్షన్ ఎండి ఇబ్రహీం,సర్పంచ్ ఆడెపు శ్రీదేవి రాజు, లక్ష్మీపురం సర్పంచ్ బండ రవీందర్‌రెడ్డి,యూత్ అధ్యక్షుడు కుమార్,మండల మహిళా అధ్యక్షురాలు మానస,టిఆర్ఎస్ సర్పంచులు,ఎంపీటీసీలు,వార్డు సభ్యులు,యూత్ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అధైర్యపడవద్దు

## -ఎమ్మెల్యే దాసరి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలంలో ఆదివారం రాత్రి కురిసిన వడగళ్ల వర్షానికి కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో దెబ్బతిన్న మొక్కజొన్న,వరి పంటలను పరిశీలించి నా అనంతరం నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి,తెలంగాణ రాష్ట్ర,రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని వెంట వెంటనే మండలంలోని వ్యవసాయ అధికారులను మండలంలోని ఆయా గ్రామాలలో నష్టపోయిన పంటలను పరిశీలించి సర్వే చూపిస్తామని సర్వే చేయించిన అనంతరంఐ అధికారులకు పంపించి నష్టపరిహారం చెల్లించే విధంగా చూస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మెడికల్ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్,తెలంగాణ రాష్ట్ర మాజీ కార్పొరేషన్ చైర్మన్ చిరుమల్ల రాకేష్,ఎంపీపీ నూనెటి సంపత్,జడ్పిటిసి వంగళ తిరుపతిరెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు గొడుగు రాజకొ మురయ్య,పిఎసిఎస్ చైర్మన్ లు చదువు రామచంద్రారెడ్డి,గజవెల్లి పురుషోత్తం,రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు నిదానపురం దేవయ్య,వైస్ ఎంపీపీ జూకంటి శిరీష- అనిల్,ఎంసీ చైర్మన్‌లు కొట్టే సుజాత - రవి,జిన్నా రామచంద్రారెడ్డి,సర్పంచ్ ఆడెపు శ్రీదేవి - రాజు,ఎంపీటీసీ సువర్ష - చంద్రు,మండల సర్పం చ్‌లు,ఎం పీటీసీలు,ఉ పసర్పంచ్‌లు,గ్రామశాఖ అధ్యక్షులు మాజీ సర్పంచ్‌లు,ఎంపీటీసీలు,యువత అధ్యక్షులు,రైతు సమన్వయ సమితి గ్రామ కో ఆర్డినేటర్‌లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు,సభ్యులు,బిఆర్ఎస్ ప్రజా ప్రతిని ధులు,నా యకులు,కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎంపీపీ కూసుమట్ల రమాదేవి

ఎలిగేడు,ప్రభాతవార్త :




తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపట్టిన విడత కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి జూలపల్లి ఎంపీపీ కూసుమట్ల రమాదేవి అన్నారు. సోమవారం జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి నీచినేని రాధా,వైద్యాధికారి సంపత్‌రెడ్డి లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# ఓడేడులో భారీ వర్షానికి ఇళ్లు ధ్వంసం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఓడేడు గ్రామంలోని అంబేద్కర్ కాలనీలో గల రొడ్డ భరత్‌కు చెందిన ఇళ్లు ప్రధాన గోడ కూలిపోయింది. ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఇళ్లు గోడ కూలింది. బాధితున్ని ప్రభుత్వం పరంగా ఆదుకొని ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నాడు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష**





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతలు స్వీకరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 19 ఫిర్యాదులు, వినతులు వచ్చాయి. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరంద్ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కరంలో జాప్యం చేయవద్దు

**- జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను జాప్యం లేకుండా సంబందిత అధికారులు పరిష్కరించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 34 ఫిర్యాదులను అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ ప్రాంతల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాలకు ఓర్చి వస్తారని అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాదాన్యత ఇవ్వాలన్నారు. పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలిన జరపుతూ సమస్యలను పరిష్కరంచాలని అధికారులను అదేశించారు. ఈ ప్రజావాణిలో కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్‌డివో శ్రీనివాస్ రావు, వేములవాడ అర్‌డివో పవన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అంగడి భూముల పై విచారణ జరిపించండి

**- అడిషనల్ కలెక్టర్ ను కలిసిన నల్లగొండ గ్రామస్థులు**



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** తిమ్మాపూర్ మండలం నల్లగొండ పరిధిలోని లక్ష్మీనృసింహస్వామి ఆలయ ఆవరణలో నిర్వహిస్తున్న పశువుల అంగడి భూములపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని నల్లగొండ గ్రామస్థులు సోమవారం అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ ను కలిసి విన్నవించారు. నల్లగొండ గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మీనృసింహ స్వామి ఆలయం ఆవరణలో సుమారు 70 ఏళ్ళ క్రితం నుండే ప్రతి ఆదివారం పశువుల అంగడి నిర్వహిస్తారని, కాగా అంగడి నిర్వహించే స్థలం ను గతంలో భూదాతలు దానంగా ఇచ్చారని, కానీ అదే భూమిని ఇటీవల కాలంలో కొందరు అక్రమంగా రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయించుకుని క్రయావిక్రయాలు జరుపుతున్నారని ఆమెకు వివరించారు. ఇలా అక్రమంగా జరుగుతున్న వ్యవహారంపై ఎన్నోసార్లు స్థానిక తహశీల్దార్ కు ఫిర్యాదు లు చేశామని కాలయాపన చేసి అంగడి భూములు ఇతరులకు చెందేలా కాగితాలను సృష్టించినట్లు వివరించారు. అంగడి నిర్వహణ విషయంలో సంబంధిత అధికారుల సమక్షంలోనే టెండర్ ప్రక్రియ కూడా ఉంటుందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా విచారణలు చేసి దశాబ్ధాల కాలం నుండి కొనసాగుతున్న పశువుల అంగడి భూములను ఇతరులకు చెందేలా చేసిన వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. నల్లగొండ మాజీ సర్పంచ్ దన్నమనేని నర్సింగారావు, ఉప సర్పంచ్ కవ్వంపల్లి తిరుపతి, మార్క కనకయ్య, బిజెపి నాయకులు సుగుర్తి జగదీశ్వరాచారి, మార్క హరికృష్ణ గౌడ్, అనంతోజు సత్యం, బండారిపల్లి లక్ష్మినారాయణ, గాండ్ల శ్రీనివాస్, రొడ్డ సంపత్ తదితరులు అడిషనల్ కలెక్టర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

# సోషల్ మీడియాలో విద్వేషాలను సృష్టించే వారిపై చర్యలు

**- కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బారాయుడు**

**కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త :** వివిధ వర్గాలకు చెందిన ప్రజల మధ్య విద్వేషాలను సృష్టించేందుకు సోషల్ మీడియాను వేదికగా చేసుకొని అసభ్యకరమైన పదజాలంతో పోస్టులు పెట్టే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బారాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోషల్ మీడియాను దుర్వినియోగం చేసే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ మధ్యకాలంలో కొందరు విదేశాల్లో ఉంటున్న వారు తమపై ఎలాంటి చర్యలు తీసుకోవడం సాధ్యం కాదనే భ్రమలో ఉన్నారన్నారు. సోషల్ మీడియాలో ప్రజల మధ్య విద్వేషాలను సృష్టించేందుకు పోస్టులు పెడుతున్న విషయం పోలీసుల దృష్టికి వస్తున్నాయని పేర్కొన్నారు. పోలీసు శాఖలో ఉన్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో వారిని గుర్తించి కేసులు నమోదు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. కేసులు నమోదైతే వారికి జారీ కాబడిన పాస్ పోర్టులు, వీసాలు రద్దు అవుతాయన్నారు. కేసులు నమోదైన వారికి, పాస్ పోర్టులు రద్దు చేయబడిన వారికి మళ్లీ ఎట్టి పరిస్థితుల్లోనూ పాస్ పోర్టులు జారీ కావని వెల్లడించారు. మరికొందరు ఫోటోలను మార్ఫింగ్ చేస్తూ వివిధ మతాలకు చెందిన వారి విశ్వాసాలకు భంగం కలిగించే సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని, వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. మత విశ్వాసాలకు భంగం కలిగించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా ఉండే పోస్టులు పెట్టి ఎక్కడో జరిగిన సంఘటనలను వక్రీకరిస్తూ ఊహాజనితమైన పోస్టులు పెట్టడం కూడా నేరమని తెలిపారు. అసత్య ప్రచారాలను మానుకోవాలని, అదే విధంగా తప్పుడు పోస్టులను వైరల్ చేయకూడదన్నారు. తప్పుడు విషయాలను వైరల్ చేయడం



ద్వారా ప్రజల్లో అభద్రత భావం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఎటువంటి సమాచారం ఉన్నా సత్వరమే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తూ వివిధ వర్గాలకు చెందిన ప్రజల మధ్య విద్వేషాలను సృష్టించే వారిపై నమోదైన కేసులను విచారణ కొనసాగించి నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నామని ఆ ప్రకటనలో తెలిపారు.

# ఇంటర్ పరీక్షకు 5900 మంది హాజరు

**- ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో ఇంటర్ పరీక్ష ఐదవ రోజు ప్రశాంతంగా జరిగిందని, సోమవారం ఇంటర్ మొదటి సంవత్సరం మ్యాథ్స్ పేపర్ 1, బాటనీ పేపర్ 1, పొలిటికల్ సైన్స్ పేపర్ 1 పరీక్ష జరుగగా 5900 మంది పరీక్షకు హాజరు కాగా, 320 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తంలో జిల్లాలో 94.90శాతం హాజరయ్యారని, మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, ప్రశాంతంగా పరీక్ష జరిగిందని ఆమె వివరించారు.

# బి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని విస్తరించాలి

**- బిజెపి రాష్ట్ర నాయకులు కౌశిక హరి - రామగుండంలో నిరసన దీక్ష**




**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం పట్టణంలోని బి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని విస్తరించాలని బిజెపి రాష్ట్ర నాయకులు కౌశిక హరి డిమాండ్ చేశారు. ఈ మేరకు రామగుండం పట్టణంలోని అంబేద్కర్ చౌక్ మజీద్ కార్నర్ వద్ద ఆయన ఆధ్వర్యంలో సోమవారం నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అప్పటి మాజీ మంత్రి శ్రీధర్‌బాబు సహకరాంతో అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డిని ఒప్పించి బిథర్మల్ విద్యుత్ కేంద్రం విస్తరణకు 7920 కోట్ల రూపాయలు మంజూరు చేయించామని, దాదాపు 2000 మందితో హైదరాబాద్‌కు తరలి వెళ్లి నూతన పవర్ ప్లాంట్‌ను సాధించుకుంటే అప్పటి ఎమ్మెల్యే సొమారపు సత్యనారాయణ అసమర్థత పాలన వలన మొదటిసారిగా గెలిచిన టిఆర్ఎస్ ప్రభుత్వం, సిఎం కెసిఆర్ దానిని యాదాద్రికి తరలించారని, అక్కడ ఏమి వనరులు అందుబాటులో ఉన్నాయని టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు అడుగుతున్నామని, ఇక్కడ విద్యుత్ ప్లాంట్‌కు అవసరమైన అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ కేవలం రాజకీయ పబ్బం కోసమే కెసిఆర్ ఇక్కడికి రావాల్సిన విద్యుత్ ప్లాంట్‌ను యాదాద్రికి తరలించారని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో బి పవర్ ప్లాంట్ గేట్ ముందు నిరసన దీక్ష చేస్తామని, రామగుండం పట్టణ బంద్‌కు పిలుపునిస్తామని అన్నారు. దశల వారి కార్యక్రమాలు నిర్వహించి రామగుండంలోనే జెన్‌కో ద్వారా విద్యుత్ కేంద్రాల ఏర్పాటు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాజిపేట లింగయ్య, కార్పొరేటర్ కౌశిక లత, నాయకులు పి.మల్లికార్జున్, వెంకటేష్, మహావాది రామన్న, సుల్వ లక్ష్మినర్సయ్య, కుక్క గంగాప్రసాద్, నిమ్మరాజుల రవి, పున్నం శశి కుమార్, గణపురం కల్యాణ్, శాదవేణి రాజు, మేకల శ్రీనివాస్, జారుపుల శ్రీను, వివిధ సంఘాల నాయకులున్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవు

**- మైనర్లకు వాహనాలు ఇవ్వద్దు - ఏసిపి వెంకట్ రెడ్డి, సిఐ రామచందర్ రావు**

**జమ్మికుంట, ప్రభాత వార్త:** మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని హుజురాబాద్ ఏసిపి వెంకట్ రెడ్డి, జమ్మికుంట టౌన్ సిఐ రామచందర్ రావు అన్నారు. సోమవారం జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్‌లో మద్యం తాగి వాహనం నడిపిన వారికి అలాగే ఆటో డ్రైవర్లకు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఏసిపి వెంకట్ రెడ్డి, పట్టణ ఇన్స్పెక్టర్ రామచందర్ రావు మాట్లాడుతూ.... ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో మద్యం తాగి వాహనాలు నడపరాదని మద్యం తాగి వాహనాలు నడిపినట్లు అయితే వారికే కాకుండా ఎదురుగా వచ్చే వాహనదారులకు కూడా ప్రాణాపాయం ఉంటుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో మద్యం తాగి వాహనాలు నడపరాదని తెలిపారు. అలాగే ప్రజలు ఈ రోజుల్లో ఎక్కువగా సైబర్ క్రైం బారిన పడుతున్నందున అనవసరంగా వచ్చే లింకులపై క్లిక్ చేయకూడదని, అలాగే లోన్ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోకూడదని పేర్కొన్నారు. ప్రజలు ఎవరైనా సైబర్ క్రైమ్ బారిన పడినట్లు అయితే 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు డయల్ చేయాలని పోలీసులు చేస్తున్నా ఈకార్యక్రమాలు ప్రజలలో అవగాహన పెంచి నేరాలు జరగకుండా నివారించడానికి చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసిపి వెంకట్ రెడ్డి, జమ్మికుంట పట్టణ ఇన్స్పెక్టర్ రామచంద్ర రావు, జమ్మికుంట టౌన్ ఎస్ఐ యూనస్ అహ్మద్ అలీ ఖాన్, హుజురాబాద్ పట్టణ రాజన్న, ఏఎస్ఐ రవి, రాధాకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

